మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | మంగళవారం | 02-12-2025 | సంపుటి : 14 | సంచిక :176 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Tuesday | 02-12-2025 | Volume :14 | Issue:176 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


## ప్రమాదంలో ఢిల్లీ ప్రజల ఆరోగ్యం



**డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :**ఢిల్లీలో ప్రజల ఆరోగ్యానికి సంబంధించి తీవ్ర ఆందోళన కలిగించే విషయం వెలుగులోకి వచ్చింది. చాలా ఏళ్లుగా బోర్‌వెల్స్, ట్యూబ్‌వెల్స్ నీటిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మందికి తాజా నివేదిక దిగ్భ్రాంతి కలిగించేలా ఉంది. కేంద్ర భూగర్భ జల మండలి (%జ+ఔదీ%) 2025 తాజాగా విడుదల చేసిన సర్వే నివేదిక ప్రకారం, ఢిల్లీలోని భూగర్భ జలాల్లో ప్రమాదకర స్థాయిలో యురేనియం ఉన్నట్లు తేలింది. సేకరించిన నమూనాలలో దాదాపు 13 నుంచి 15 శాతం నీటిలో యురేనియం పరిమితికి మించి ఉందని నివేదిక స్పష్టం చేసింది. యురేనియంతో పాటు నైట్రేట్, ఫ్లోరైడ్, సీసం (లెడ్) వంటి ఇతర విష రసాయనాలు కూడా అధిక మోతాదులో ఉన్నట్లు ఈ సర్వేలో వెల్లడైంది. దేశంలోనే అత్యధికంగా 9.3 శాతం నీటి నమూనాల్లో సీసం

2లో

## హైదరాబాద్‌లో మూడు రోడ్లు - ముప్పుతిప్పలు..



**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** నగరంలో ఐటీ ఉద్యోగుల విలువైన సమయం రోడ్ల పాలవుతోంది. ఐటీ కారిడార్‌కు వస్తున్న ఉద్యోగులు ట్రాఫిక్ జామ్‌లతో నిత్యం నరకం అనుభవిస్తున్నారు. కారిడార్‌కు చేరుకునే మూడు రోడ్లలోనూ సోమవారం నుంచి శుక్రవారం వరకు ఇదే పరిస్థితి ఉంటోంది. దీంతో ఏ మార్గంలో వెళ్లాలన్నా ట్రాఫిక్ చిక్కులు తప్పట్లేదు. గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లోనే వాహనాలను నెట్టుకుంటూ ముందుకు వెళ్లాల్సి వస్తోంది. రహదారుల విస్తరణ జరగకపోవడం, ప్రత్యామ్నాయ మార్గాలుగా అంతర్గత రహదారులు అందుబాటులో లేకపోవడమే ఇందుకు కారణమవుతోంది. నగరం నలుమూలల నుంచి ఐటీ కారిడార్‌కు వచ్చే ఉద్యోగుల సంఖ్య భారీగా ఉంటోంది.కారిడార్ మీదుగా వెళ్లే మూడు ప్రధాన రహదారులే వీరికి ఆధారం. గచ్చిబౌలి ఔటర్‌రింగు రోడ్డు చౌరస్తా నుంచి కొండాపూర్,

2లో

## తక్కువ వడ్డీకి

# రుణాలు ఇవ్వండి



**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి హౌజింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్–హడ్కో ఛైర్మన్ సంజయ్ కులశ్రేష్ఠని కోరారు. హైదరాబాద్‌కు వచ్చిన కులశ్రేష్ఠ.. సీఎం రేవంత్‌తో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భారత్ ఫ్యూచర్ సిటీ, హైదరాబాద్ మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు , రేడియల్ రోడ్ల నిర్మాణాలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు ఇవ్వాలని సీఎం కోరారు.

భారత్ ఫ్యూచర్ సిటీ నుంచి బెంగళూరు, అమరావతి మీదుగా చెన్నై వరకు గ్రీన్ ఫీల్డ్ రహదారులు, బందరు పోర్ట్ వరకు నిర్మించనున్న గ్రీన్‌ఫీల్డ్ రహదారి, బుల్లెట్ ట్రైన్ నిర్మాణాలపై చర్చించారు. గతంలో అత్యధిక వడ్డీ రేటుతో ఇచ్చిన రుణాలకు సంబంధించి రుణ పునర్వ్యవస్థీకరణ (లోన్ రీకన్‌స్ట్రక్చన్) అంశాన్ని పరిశీలించాలని సీఎం.. హడ్కో ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు.

సానుకూల వృద్ధి రేటుతో ఉన్న తెలంగాణలో ప్రాజెక్టు లకు తక్కువ వడ్డీరేటుతో దీర్ఘ కాల రుణాలు ఇవ్వాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇప్పటికే రుణాలు మంజూరు చేశామ ని హడ్కో ఛైర్మన్ తెలిపారు. మరో 10 లక్షల ఇళ్ల నిర్మాణాలకు రుణాలు వేగంగా మంజూరు చేయాలని కోరగా కులశ్రేష్ఠ సానుకూలంగా స్పంది ంచారు.

ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా హడ్కో ఛైర్మన్‌ను సీఎం ఆహ్వానించారు. సమావేశంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సామ్ జీవితంలోకి ఓ ‘ఫ్యామిలీ మ్యాన్’



అగ్ర కథానాయిక సమంత రూత్ ప్రభు కొత్త జీవితాన్ని ప్రారంభించింది. కొన్నేళ్ల క్రితం హీరో అక్కినేని నాగ చైతన్యతో విడాకులు తీసుకున్న సామ్.. తాజాగా ‘ది ఫ్యామిలీ మ్యాన్’ డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టింది. గత కొంతకాలంగా రాజ్ తో డేటింగ్ లో ఉన్నారనే వార్తలకు అఫీషియల్ గా ఫుల్ స్టాప్ పెట్టేసింది. వీళ్లిద్దరి వివాహం సోమవారం ఉదయం కోయంబత్తూర్‌లోని ఈశా ఫౌండేషన్ యోగా సెంటర్‌లో ఉన్న లింగ భైరవి దేవాలయంలో జరిగింది. వీరి పెళ్లికి సంబంధించి ఓ ఆసక్తికరమైన విషయం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాజ్ నిడిమోరుని పెళ్లి చేసుకున్నట్లు ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రకటించిన సమంత.. 1-12-

2లో

## తెలంగాణకు సుప్రీం నోటీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :**రోజు రోజుకూ సైబర్ నేరగాళ్లు తెలివిమీరి పోతున్నారు. కొత్త కొత్త మార్గాల్లో మోసాలకు పాల్పడుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులు, ఒంటరివారు, డిజిటల్ అక్షరాస్యత లేని వారిని లక్ష్యంగా చేసుకుని రూ. లక్షలు కొల్లగొడుతున్నారు. ఈ మధ్య కాలంలో డిజిజల్ అరెస్ట్ ఘటనలు పెరిగిపోతున్నాయి. కేవలం భారత్‌లోని డిజిటల్ అరెస్ట్ బాధితుల నుంచి రూ. 3 వేల కోట్లు సైబర్ దొంగలు దోచుకోవడం ఆందోళనకరమని ఇటీవల సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంతో డిజిటల్ అరెస్టుల మోసాల విషయాన్ని అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా తీసుకుంది. అందులో భాగంగా ఈ మోసాలపై సోమవారం (డిసెంబర్ 1) సీబీఐ దర్యాప్తునకు ఆదేశించింది. సీబీఐ విచారణకు అనుమతించాలని, డిజిటల్ అరెస్టులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమాచారాన్ని సీబీఐకి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

డిజిటల్ అరెస్టుల విషయంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యాంపై విచారణ జరిపిన ప్రధాన న్యాయమూర్తి



జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్ మాల్య బాగ్చి నేతృత్వంలోని ధర్మాసనం.. సీబీఐని దర్యాప్తుకు ఆదేశించింది. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ సహా అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. తమ వద్ద నమోదైన ఎఫ్ఐఆర్ వివరాలు సీబీఐకి అందిచాలని తెలిపింది. తెలంగాణలో సీబీఐ నేరుగా వచ్చి దర్యాప్తు చేపట్టేందుకు అనుమతి లేదు. అందుకే సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. రాష్ట్రంలో సీబీఐ ఎంట్రీ కోసం జనరల్ కన్సెంట్‌ను గత ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీంతో సీబీఐ రాష్ట్రంలో అడుగుపెట్టాలంటే.. ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. అయితే ప్రస్తుత

2లో

## రూ. 151.92 కోట్ల

## అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన..



**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** సీఎం రేవంత్ రెడ్డి జిల్లాల్లో పర్యటనలో భాగంగా సోమవారం వనపర్తి, నారాయణపేట్ జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా మక్తల్ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. వనపర్తి జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీల పరిధిలో రూ. 151.92 కోట్ల అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.

ఇందు లో భాగంగానే ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ. 15 కోట్లతో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 121.92 కోట్లతో ప్రియదర్శి జూరాల ప్రాజెక్టు డ్యాం దిగువన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. దీంతోపాటు ఆత్మకూరు మున్సిపాలిటీలో 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇక, రూ. 15 కోట్లతో అమరచింత మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు, వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో

## ప్రభుత్వ నిబంధనలు ఇవే!

న్యూఇయర్ అంటే సెలబ్రేషన్స్. కొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోయే సందర్భంలో, ప్రతి ఒక్కరు ఫుల్‌గా ఎంజాయ్ చేయాలని కోరుకుంటారు. డిసెంబర్ 31 సాయంత్రం నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు ప్రత్యేక కార్యక్రమాలు, సందడి జరుగుతుంది.రోడ్లపైకి వచ్చి పెద్ద హంగామా చేస్తారు, డీజే సౌండ్స్‌తో మ్యూజిక్‌ను ఆస్వాదిస్తారు. అంతేకాక, కొందరు మద్యం సేవిస్తూ వేడుకల్లో పాల్గొంటారు. అలాగే, కేక్ కట్ చేసుకొని కొత్త సంవత్సరం కోసం స్వాగతం పలుస్తారు.కానీ, మీరు కూడా న్యూ ఇయర్ వేడుకను ప్లాన్ చేసుకు ంటున్నారా? అయితే, ప్రమాదాలు, శాంతి రక్షణ కోసం పోలీస్ పర్మిషన్ అవసరం అని అధికారులు హెచ్చరి స్తున్నారు.న్యూ ఇయర్ ఈవెంట్లకు సైబరా బాద్ కమిషనరేట్ పోలీసులు ముందస్తుగా పర్మిష న్ పొందాలని సూచిస్తున్నారు.

## సర్కార్‌పై బీజేపీ నేతల ఫైర్

**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :**రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ ఈరోజు (సోమవాం) గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బీజేపీ నేతలు కలిశారు. సర్కార్ తీసుకొచ్చిన హిల్ట్ పాలసీపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. హిల్ట్ పాలసీని వ్యతిరేకిస్తూ గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇండస్ట్రియల్‌కు కేటాయించిన భూములను హిల్ట్ పేరుతో రియల్ ఎస్టేట్‌గా మారుస్తూ కోట్ల రూపాయల అవకతవకలకు తెర లేపుతున్నారని ఆరోపించారు. మార్కెట్ వాల్యూ కన్నా తక్కువ రేట్లకు ధారాదత్తం చేస్తున్నారని విమర్శించారు. 6 లక్షల 30 వేల కోట్ల విలువైన 9292 వేల ఎకరాల భూములను



కేవలం 5 వేల కోట్లకు రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందా..? పరిపాలన చేస్తుందా.. అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది కాబట్టే ఇండస్ట్రియల్ భూములను రియల్

2లో

## హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కార్ రూ.50వేల కోట్ల స్కాంకు తెరలేపిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. థర్మల్

2లో



## స్థానిక ఎన్నికల్లో బీసీలకే అధిక సీట్లు



**ఖమ్మం, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** పార్టీ పదవులతో పాటు ప్రభుత్వ పదవుల భర్తీలో కూడా సామాజిక న్యాయం పాటిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో

2లో

# ప్రమాదంలో ఢిల్లీ ప్రజల ఆరోగ్యం

ఉన్న ప్రాంతంగా ఢిల్లీ నిలవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వ్యవసాయంలో వాడే ఎరువులు, శుద్ధి చేయని మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు భూమిలోకి ఇంకడం వల్లే నైట్రేట్, సీసం వంటివి నీటిలో కలుస్తున్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ కలుషిత నీటిని దీర్ఘకాలం పాటు తాగడం వల్ల కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఎముకల బలహీనత, చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల లోపాలు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణులు, చిన్నారులు, వృద్ధులు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# హైదరాబాద్‌లో మూడు రోడ్లు - ముప్పుతిప్పలు..

కొత్తగూడ మీదుగా హఫీజ్‌పేట వరకు ఉన్న పాత ముంబయి హైవే, రాయదుర్గం బయోడైవర్సిటీ నుంచి మైండ్‌స్పేస్ జంక్షన్, సైబర్ టవర్స్, హైటెక్ సిటీ, శిల్పారామం మీదుగా కేపీహెచ్బీ–జేఎన్టీయూ వరకు, కొత్తగూడ–కొండాపూర్ చౌరస్తా నుంచి హైటెక్స్ కూడలి, సైబర్ టవర్స్ మీదుగా మాదాపూర్–జూబ్లీహిల్స్ వరకు ఉన్న ఈ రోడ్ల మీదే వీరు ప్రయాణించాల్సి వస్తోంది. సోమవారం నుంచి శుక్రవారం వరకు ఐటీ కారిడార్‌లో రాకపోకలు సాగించే వారికి ట్రాఫిక్ నరకం అంటే ఏమిటో కళ్లముందు కనిపిస్తుంది. అడుగులో అడుగు వేసినట్లుగా కదిలే వాహనాలతో గంటల తరబడి రోడ్లమీదే గడపాల్సి వస్తోంది. ఐటీ కారిడార్‌లో నిర్మించిన ఫ్లైఓవర్లు కొన్ని ఒక చౌరస్తా వద్ద రోడ్డు దాటడానికే అన్నట్లుగా మారాయి. గచ్చిబౌలి చౌరస్తాలో ఓఆర్ఆర్, కొండాపూర్ వైపు నిర్మించిన ఫ్లైఓవర్‌దీ అదే పరిస్థితి. ఈ ఫ్లైఓవర్ దిగగానే నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్య ఏర్పడుతోంది. దీన్ని పరిష్కరించేందుకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నవైపు నుంచి వచ్చే వాహనాలు వెళ్లేందుకు బారికేడ్లను ఏర్పాటుచేసి ఆపోజిట్ డైరెక్షన్ రోడ్డు మీదకు మళ్లిస్తున్నారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులకు ఇదో పెద్ద టాస్క్‌గా మారింది. ఇదే పరిస్థితిని కొండాపూర్ నుంచి హఫీజ్‌పేట వెళ్లే ఫ్లైఓవర్ మీద కూడా కొనసాగిస్తున్నారు.

అక్రమ పార్కింగ్‌లు.. ఐటీ కారిడార్లో కేవలం ఐటీ కంపెనీలు, నివాస ప్రాంతాలే కాకుండా రకరకాల వ్యాపార సంస్థలు పెద్దఎత్తున వెలిశాయి. ఇవన్నీ ప్రధాన రోడ్ల వెంటే ఏర్పాటుచేశారు. ఆయా వ్యాపార సంస్థలకు వచ్చే వాహనాలకు సరిపడా పార్కింగ్ సౌకర్యం కల్పించకపోవడంతో రోడ్లమీదే పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనాలకు అక్రమ పార్కింగ్‌లు అడ్డంకిగా మారి ట్రాఫిక్ జామ్‌కు దారితీస్తోంది. ఆకాశహర్మ్యాల భవనాలతోనూ ట్రాఫిక్ పెరిగింది. ఇక్కడ 30 అంతస్థుల నుంచి 40, 50, 60 అంతస్థుల వరకు భవనాలు నిర్మించుకునేలా జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ అనుమతులు ఇస్తుండటంతో ట్రాఫిక్ విపరీతంగా పెరుగుతోంది.

# సామ్ జీవితంలోకి ఓ ‘ఫ్యామిలీ మ్యాన్’

2025 అని మ్యారేజ్ డేట్ ని పోస్ట్ చేసింది. వెడ్డింగ్ ఫోటోలను కూడా షేర్ చేసింది. ఈ నేపథ్యంలో కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ ఈశా ఫౌండేషన్ ఓ ప్రకటన విడుదల చేసింది. సామ్ – రాజ్ భూత శుద్ధి వివాహం చేసుకున్నట్లు తెలిపింది. ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో జరిగిన ఈ వివాహ వేడుకను అనాదిగా వస్తున్న యోగ సంప్రదాయం ప్రకారం నిర్వహించారని ఈశా సంస్థ తమ ప్రకటనలో పేర్కొంది.

# రూ. 151.92 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన.. ప్రసంగంపై ఉత్కంఠ

చేశారు. అనంతరం మక్తల్‌లోనిలో పడమటి ఆంజనేయస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోనున్నారు. అలాగే మక్తల్ మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం అంబేద్కర్ నగర్ లోని వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో భద్రతా సిబ్బంది కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేశారు.

# సర్కార్‌పై బీజేపీ నేతల ఫైర్

ఎస్టేట్ వ్యాపారులకు కట్టబెట్టి లబ్ధి పొందుతున్నారని వ్యాఖ్యలు చేశారు. హిల్ట్‌కు వ్యతిరేకంగా ఈనెల 7న ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా చేపట్టబోతున్నామని ప్రకటించారు. హిల్ట్ పాలసీపై ప్రభుత్వంతో చర్చిస్తానని గవర్నర్ హామీ ఇచ్చారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు వెల్లడించారు.హిల్ట్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని.. ప్రభుత్వ వైఫల్యాను వ్యతిరేకంగా 7న నిరసన దీక్ష చేపట్టబోతున్నామని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రకటించారు. కాగా.. రామచందర్ రావుతో పాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్, జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ ఇతర నేతలు గవర్నర్‌ను కలిసిన వారిలో ఉన్నారు.

# యువతలో నాయకత్వ లక్షణాలు, ఫిట్‌నెస్ పై అవగాహన ఉండాలి

## జనసేన నాయకులు ప్రేమ కుమార్




**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** లోధా అపార్ట్మెంట్ దగ్గర క్రికెట్ గ్రౌండ్ లో జనసేన నాయకుల యాక్టివ్ ఫిట్నెస్ టెస్ట్, ఆదివారం ఆటవిడుపు కార్యక్రమాన్ని జనసేన నాయకులు పోలేబోయిన శ్రీనివాస్ నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ లకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ మ్యాచ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ జనసేన నాయకులకు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు టీమ్ వర్క్, టీమ్ స్పిరిట్, బాడీ యాక్టివిటీస్ కి, మేనేజ్‌మెంట్, డిసిప్లిన్ మరియు నాయకత్వ లక్షణాలను మరింతగా అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. యువతలో ఫిట్నెస్‌పై అవగాహన పెంచే దిశగా జనసేన నాయకులు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు , యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

# హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు

విద్యుత్‌ను తగ్గిస్తామన్న ప్రభుత్వం.. కొత్త ప్లాంట్లు ఎందుకు నిర్మిస్తోందని ప్రశ్నించారు. ఇవాళ(సోమవారం) తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అధికారులను అవమానించిన కుమార్ రాజాను వెంటనే తరిమికొట్టాలని హెచ్చరించారు. విద్యుత్ శాఖలో తెలంగాణ ప్రాంత అధికారులను నియమించాలని డిమాండ్ చేశారు. థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణంపై అఖిలపక్షం సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. కమీషన్ల కోసమే కొత్త విద్యుత్ ప్లాంట్లు నిర్మిస్తున్నారని ఆరోపణలు చేశారు. ఎన్టీపీసీ.. రూ.4.12పైసల్లకు యూనిట్ విద్యుత్ ఇస్తామంటే తీసుకోవడానికి కాంగ్రెస్ సర్కార్ ఎందుకు ముందుకు రావట్లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎన్టీపీసీ 2,400 మెగావాట్ల విద్యుత్ ఇస్తామంటే ఎందుకు ముందుకు రాలేదు? అని నిలదీశారు హరీశ్‌రావు.

ఎన్టీపీసీ ఇచ్చే తక్కువ ధర కరెంటును కాదని.. సొంతంగా విద్యుత్ ప్లాంట్లు ఎందుకు ఏర్పాటు చేస్తామని అంటున్నారని ప్రశ్నించారు. రామగుండం విద్యుత్ ప్రాజెక్టుతో ప్రజలపై రోజుకు రూ. 9కోట్లు భారం పడుతోందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతే విద్యుత్ రంగంలో ఈ దుస్థితి నెలకొందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 50వేల కోట్ల స్కాం బయట పెట్టినందుకే తనను కాంగ్రెస్ నేతలు టార్గెట్ చేశారని ఆరోపణలు చేశారు. కమీషన్లు తీసుకోవటంలో మాత్రమే తాను అనిఫిట్ అని చెప్పుకొచ్చారు హరీశ్‌రావు.

# స్థానిక ఎన్నికల్లో బీసీలకే అధిక సీట్లు

ఎక్కువ శాతం బీసీలకు అవకాశం కలిపిస్తున్నామని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పదేళ్ల కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు ఇప్పుడు సముచిత న్యాయం కల్పించే బాధ్యత తమదని హామీ ఇచ్చారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికలతోపాటు రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన నూతి సత్యనారాయణ సోమవారం ఖమ్మంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే పంచాయతీలు మరింత అభివృద్ధి సాధిస్తాయని పేర్కొన్నారు. పేదల కోసం రూ.22 వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పేరుతో పేదలను మోసం చేశారని విమర్శించారు. మహిళల ఆత్మగౌరవం పెంపొందించేలా ఇంటివద్దకే వెళ్లి బొట్టుపెట్టి కోటిమంది మహిళలకు చీరలు అందిస్తున్నామని తెలిపారు. రైజింగ్ తెలంగాణ–2047 నినాదంతో ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు వివరించారు.

ఐకమత్యంతో ముందుకెళ్లాలి: తుమ్మల

ఖమ్మం జిల్లా కాంగ్రెసకు ఘనమైన చరిత్ర ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జలగం వెంగళరావు, బొమ్మకంటి సత్యనారాయణ, శీలం సిద్ధారెడ్డి లాంటి నాయకులు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా పనిచేశారని, వారి స్ఫూర్తితో ముందుకు నడవాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అక్కడక్కడ సమస్యలున్నా ఐకమత్యంతో ముందుకు సాగాలని కోరారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా కోసం కొత్త యూనివర్సిటీని కొత్తగూడెంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ పేరుతో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు.

స్థానిక ఎన్నికల్లో వందశాతం సీట్లు మనమే గెలవాలి: పొంగులేటి

స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలకు తాము అన్నివిధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు నూటికి నూరుశాతం గెలవాలని అన్నారు. కాంగ్రెస్ జిల్లా నూతన అధ్యక్షుడు నూతి సత్యనారాయణ మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పోతానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు రాందాసనాయక్, మట్టా రాగమయి, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు సుప్రీం నోటీసులు

ప్రభుత్వం కాళేశ్వరంపై విచారణ చేపట్టాలని ఇప్పటికే సీబీఐని కోరింది. తాజాగా డిజిటల్ అరెస్టుల విషయంలో మిగతా రాష్ట్రాలతో పాటు తెలంగాణ కూడా సీబీఐ దర్యాప్తుకు అనుమతి ఇచ్చి సహకరించాలని నోటీసుల్లో పేర్కొంది.

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు (ఆర్‌బీఐ) కూడా నోటీసులు జారీ చేసింది సుప్రీంకోర్టు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలు సంధించింది. సైబర్ మోసాలకు ఉపయోగించిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయడంలో ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీలను ఎందుకు వినియోగించడం లేదా అని ప్రశ్నించింది. డిజిటల్ అరెస్ట్ కేసుల్లో సీబీఐ దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించింది. మరోవైపు, డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం చేయడంలో సహకారం అందించిన బ్యాంకు అధికారులను సైతం గుర్తించాలని సీబీఐకి సుప్రీం కోర్టు సూచించింది. విదేశాల్లో ఉ ంటూ మోసాలకు పాల్పడుతున్న నేరస్థులను పట్టుకునేందుకు.. ఇంటర్ పోల్ సాయం తీసుకోవాలని చెప్పింది.

# బెరిత్ ఫ్యామిలీ వర్షిప్ సెంటర్లో క్రిస్మస్ సంబరాలు



**ఘట్కేసర్ డిసెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని బెరిత్ ఫ్యామిలీ వర్షిప్ సెంటర్ ఎన్ ఎఫ్ సి నగర్ లో పిసిడబ్ల్యూఏ జీఎం పాస్టర్ అమ్మల ఆధ్వర్యంలో క్రిస్మస్ సంబరాలు ఘనంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగా శాంతి మని, ప్రత్యేక అతిథిగా నక్షత్రమ్మ, పి సి డబ్ల్యూ సిఎం మెయిన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

క్రైస్తవ పాస్టర్ల అమ్మలందరినీ ప్రోత్సహిస్తూ క్రీస్తు బోధనల ప్రకారం సమాజసేవలో ప్రతి ఒక్కరు ముందడుగు వేయాలి నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షురాలు రిబ్కా శ్యామ్ నాతారి, అధ్యక్షురాలు సునీత పాల్, ఉపాధ్యక్షులు సుక్కజ్యోతి, ప్రధాన కార్యదర్శి దార్ల ఎలిజిబెత్, కోశాధికారి కార్లపూడి మేరీ, ఉప కార్యదర్శి డి శైలజ రమేష్, ఉప కోశాధికారి సువర్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ నిరీక్షణ, ప్రేయర్ లీడర్ డోర్కపాడి, వర్షిప్ లీడర్ షీబా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణ పనులను వీక్షించిన ఆరెకపూడి గాంధీ



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీ లో ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని పరిరక్షించడానికి గాను చుట్టూ ప్రహరీ గోడ (కాంపౌండ్ వాల్) నిర్మించడానికి జరుగుతున్న పనులను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా పి ఎ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ పీజేఆర్ నగర్ లోని ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించే కార్యక్రమం లో భాగంగా 19 లక్షల రూపాయలతో చుట్టూ ప్రహరీ గోడ( కాంపౌండ్ వాల్) నిర్మించడం జరుగుతుందని పి ఎ సి చైర్మన్ గాంధీ అన్నారు. ప్రహరి గోడ నిర్మాణం పూర్తయిన వెంటనే మొక్కలు నాటి ఉద్యానవనంలాగా తీర్చిదిద్దుతామని పి ఎ సి చైర్మన్ గాంధీ హామీ ఇచ్చారు. ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని, కాలనీ ప్రజల అవసరాల కోసం, మౌలిక వసతుల కల్పనకు ఉపయోగించుకుందామని, ప్రహరీ గోడ నిర్మాణము పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ,నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, ప్రహరీ గోడ నిర్మాణం పనులు పై పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులకు పలు సలహాలు ,సూచనలు ఇవ్వడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఎ.ఇ శ్రావణి, చంద్రకాంత్, కాలనీ వాసులు యాదగిరి, రాజుగౌడ్, మల్లేష్, రాజు, శంకర్, వీరబాబు, కృష్ణ, రమేష్, శ్రీను, మల్లేష్, నరేష్, చిన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థిగా బొందుగుల సోమయ్య



**దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన బొందుగుల సోమయ్య ఇండిపెండెంట్ సర్పంచ్ అభ్యర్థి బరిలో ఉంటున్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు . ఈ సందర్భంగా బొందుగుల సోమయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కోసం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తో పాటు పార్టీలో పనిచేశానని సర్పంచ్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నుండి టికెట్ రాకపోవడం వల్ల ఇండిపెండెంట్ సర్పంచ్‌అభ్యర్థి గా పోటీ చేస్తున్నానని తెలిపారు. గ్రామప్రజలుఆశీర్వదించిగెలిపించాలని ప్రజలను కోరారు.

# గుండ్లపాడు జంట హత్యల కేసులో కోర్టులో లొంగిపోయిన పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ8 నిందితుడిగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడు వెంకట్రామిరెడ్డి సోమవారం పల్నాడులోని స్థానిక కోర్టులో లొంగిపోయారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. సోమవారం మధ్యాహ్నం ఒంటరిగా కోర్టుకు వచ్చిన వెంకట్రామిరెడ్డి, న్యాయమూర్తి ఎదుట లొంగిపోతున్నట్లు తెలిపారు. ఈ కేసుతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెబుతూనే, దర్యాప్తుకు పూర్తిగా సహకరిస్తానని స్పష్టం చేశారు. దీంతో, ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. ఈ జంట హత్యల కేసులో పిన్నెల్లి సోదరులు ఏ8, ఏ9 నిందితులుగా ఉన్నారు. గతంలో హైకోర్టు నుంచి ముందస్తు బెయిల్ పొందగా, దానిని పోలీసులు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం రెండు రోజుల క్రితం వారి బెయిల్‌ను రద్దు చేసింది. రెండు వారాల్లోగా పోలీసుల ఎదుట లొంగిపోయి, విచారణకు సహకరించాలని ఆదేశించింది. వెంకట్రామిరెడ్డి లొంగిపోయినప్పటికీ, ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఇంకా లొంగిపోలేదు. సుప్రీంకోర్టు విధించిన గడువు ఇంకా ఉండటంతో ఆయన హైదరాబాద్ లేదా బెంగళూరులో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ఏడాది మే నెలలో వెల్దుర్తి మండలం గుండ్లపాడులో టీడీపీకి చెందిన ఇద్దరు సోదరులు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మొత్తం 10 మందిపై కేసు నమోదు కాగా, పిన్నెల్లి సోదరులు కూడా నిందితులుగా ఉన్నారు. వెంకట్రామిరెడ్డి లొంగుబాటుతో కేసు దర్యాప్తు వేగవంతం కానుంది.

# వరి కొయ్యకాల్ల ను కాల్చటం పై రైతులకు అవగాహన సదస్సు

## పాలకుర్తి ఏడిఏ అజ్మీర్ పరశురాం నాయక్



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం సింగరాజు పల్లి గ్రామంలో వరి కొయ్యలు తగల బెట్టడం ద్వారా వచ్చే వేడితో భూమీలోని రైతుకు లాభం చేసే సూక్ష్మ జీవులు చనిపోవటం జరుగుతుందని పాలకుర్తి ఏ డి ఏ అజ్మీర పరశురాం నాయక్ రైతులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దీనివల్ల పకృతి సమతుల్యత దెబ్బతిని పంటల దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యలు కాల్చడం ద్వారా పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. అదేవిధంగా విపరీతమైన వేడి వలన పంటలకు అవసరం అయ్యే పోషకాలు దెబ్బతిని భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గుతుంది. వరి కొయ్యల భూమిలో కలిపి దున్నడం వలన కలిగే ప్రయోజనాలు. వరి కొయ్యల భూమిలో కలిపి దున్నడం ద్వారా సేంద్రియ కర్బనం పెరిగి దిగుబడి పెరుగుతుంది. దుక్కి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ప్రాస్పెట్ వేయడం ద్వారా వరి అవ శేషాలు త్వరగా భూమిలో కలిసి పోషకాలు అందుబాటులోకి వస్తాయి. దీని ద్వారా మనం వేసే ఒక డిఏపిలో సగం వరకు తగ్గించవచ్చు. కొయ్యలు దున్నటం ద్వారా భూమి గుల్లగా నీటి నిల్వ చేసే సామర్థ్యం పెరుగుతుందని రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

# పంట నష్టం జరగకుండా తిరుమలగిరి మండల రైతులకు ఎస్సై సూచన




**తిరుమలగిరి, డిసెంబర్ 01 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** తిరుమలగిరి మండల కేంద్రంలో వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం రీత్యా తుఫాన్ ప్రభావం వలన సూర్యాపేట జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున తిరుమలగిరి మండల పరిధిలో ఉన్న రైతులు మీ యొక్క వరి ధాన్యమును మరియు పత్తి పంటలు తడవకుండా నష్టం జరగకుండా జాగ్రత్త తీసుకోవాలని ఎస్ఐ వెంకట్ రెడ్డి పలు సూచనలు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ఘన స్వాగతం



**హైదరాబాద్, డిసెంబరు 1 ( నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల పర్యటనల్లో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరుకి చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి మంత్రి శ్రీహరి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డిలతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రవికుమార్, ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు ఘన స్వాగతం పలికారు.మంత్రి వాకిటి శ్రీహరితో కలసి రూ.173 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రూ.122 కోట్లతో ఆత్మకూర్ నుంచి జోగులంబ గద్వాలకు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం, అదేవిదంగా రూ.22కోట్లతో 50 పడకల హాస్పటల్ నిర్మాణం, అమరచింత, ఆత్మకూర్ మున్సిపాలిటీల్లో మౌళిక వసతుల కోసం రూ.30 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.



# రామ్ రెడ్డి నగర్ నుండి కోటి, సికింద్రాబాద్ లకు కొత్త బస్సు లు నడపాలని వినతి పత్రం అందజేసిన ఆకారపు అరుణ్ పటేల్






**ఉప్పల్, డిసెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రామ్ రెడ్డి నగర్, వాసవి నగర్, కామాక్షిపురం, వివేక్ నగర్ కాలనీవాసులు బస్సు ప్రయాణం కోసం కొన్ని సంవత్సరాల నుండి ఇబ్బంది పడడం గ్రహించిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ సోమవారం ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి అక్కడున్న ప్రయాణికుల సమస్యను వివరించి కొత్త బస్సు 115 కోటి,18 సికింద్రాబాద్ కొత్త బస్సు లు నడపాలని వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ డిపో శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి రాబోయే 10 రోజుల్లో కొత్త బస్ రూట్ వేస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య కురుమ, సంఘం మాజీ అధ్యక్షులు అల్లం కొమురయ్య, ప్రధాన కార్యదర్శి సురేష్, హబ్సిగూడ డివిజన్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుమ్ముల భాను, ముఖ్య సలహాదారుడు గుమ్ముల కొమరయ్య, హబ్సిగూడ డివిజన్ సెక్రెటరీ నాగాచారి, లింగం, భాస్కర్, బస్ డిపో ఆఫీసర్ రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్‌కు రూ.3.11 కోట్ల నిధుల మంజూరు:

## సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రజితాపరమేశ్వర్‌రెడ్డి







**ఉప్పల్, డిసెంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. డివిజన్‌లోని పలు కాలనీలలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులు వచ్చేశాయి. ఒకటి కాదు రెండు కాదు.. ఏకంగా రూ.3.11 కోట్ల నిధులు ఒక ప్రవాహం వలె వచ్చాయి. ఇక డివిజన్‌లో అభివృద్ధి పనుల జాతరే జరుగనుంది.డివిజన్‌కు భారీగా నిధులు మంజూరు కావడానికి ప్రధాన కారణం సీఎం రేవంత్‌రెడ్డి . ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఈ నిధుల మంజూరుకు కావాల్సిన సహకారం అందించారు. కాలనీలలో సమస్యల పరిష్కారానికి కావాల్సిన నిధులను రాబట్టడంలో ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి ప్రయత్నం చాలా గొప్పది. వీరందరి కృషి ఫలితంగానే ఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో కావాల్సిన అభివృద్ధి పనులకు మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి.

-అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు:రజితాపరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్ డివిజన్‌లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులను చేపడుతూ సమస్యలను పరిష్కరిస్తున్నట్టుగా కార్పొరేటర్ మందుముల రజితాపరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వివిధ కాలనీలలో అభివృద్ధి పనుల నిధుల మంజూరుకు సంబంధించిన పత్రాలను రజితాపరమేశ్వర్‌రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ పరమేశ్వర్‌రెడ్డితో కలిసి కాలనీవాసులకు అందచేశారు.కావేరీనగర్ కాలనీలో రూ.39.70 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,

సాయిబాబాకాలనీలో రూ.22.37 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,శేషసాయినగర్‌లో రూ.63.80 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,భరత్‌నగర్‌లోని శ్రీ రామాకాలనీలో రూ.32.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,శాంతినగర్-సత్యనగర్‌లలో రూ.38.10 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,విజయపురికాలనీలో రూ.3.77 లక్షలతో డ్రైనేజీ పైపుల మరామ్మతులు, లక్ష్మీనారాయణకాలనీ-దేవేందర్‌కాలనీలలో రూ.3.50 లక్షలతో సీవరేజ్‌నిర్మాణం, లక్ష్మీనారాయణకాలనీలో రూ.41 లక్షలతో డ్రైనేజీ పైపులైను నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలి







**(నమస్తే హైదరాబాద్)** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా అమరావతి పట్టణంలో గుడ్ షెఫర్డ్ స్వచ్ఛంద సంస్థ మరియు అమరావతి కో. లోకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సత్తనపల్లి రోడ్ లోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీని అమరావతి కో లోకేటెడ్ వైద్యాధికారి ఎస్ మౌనిక జండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. అమరావతి పురవీధుల నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు కొనసాగింది అనంతరం అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన మానవహారంలో డాక్టర్ మౌనిక మాట్లాడుతూ హెచ్ఐవి బాధితుల కొరకు ప్రభుత్వ వైద్యశాలలో అందిస్తున్న ఐ సి టి సి, ఏ ఆర్ టి సేవలను గురించి క్షేత్రస్థాయి వరకు తెలియజేయాలన్నారు. సిస్టర్ యాంటో మాట్లాడుతూ హెచ్ఐవి బాధితులు క్రమం తప్పకుండా మందులు వాడుకుంటే ఎక్కువ కాలం జీవించే అవకాశం ఉందన్నారు. హెచ్ఐవి సోకిన బాధితులకు ప్రభుత్వ పథకాలు చేరువ అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కే లక్ష్మీ మనోహర్ మాట్లాడుతూ హెచ్ఐవి బాధిత గర్భిణీ స్త్రీలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు రక్త పరీక్షలు చేయించుకుంటే పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి సోకకుండా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సూరిబాబు మాట్లాడుతూ ప్రపంచంలోనే భారతదేశం ఎయిడ్స్ లో రెండవ స్థానంలోఉందన్నారు. మనదేశంలో ఆంధ్రప్రదేశ్ రెండో రాష్ట్రం అన్నారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి సోకిన వారిని ప్రేమతో ఆదరించి వారికి మనోధైర్యం కల్పించాలన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి సోకటం చాలా బాధాకరం దీనిని సమూలంగా నిర్మూలించాలంటే యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి సురక్షితమైన లైంగిక అలవాట్లు కలిగి ఉండాలని ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన చట్టం 2017 పై అవగాహన కలిగి మరియు జాతీయ టోల్ ఫ్రీ నెంబర్ 10 97 పై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఎ లు మరియు సిహెచ్‌ఓలు గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ డియానా ,పావని ,స్మిత సంస్థ సిబ్బంది ,ఆశ వర్కర్లు ,హెల్త్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిలుకా నగర్ డివిజన్లో 1 కోటి 29 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్





**ఉప్పల్, డిసెంబర్ 1 (నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్ లో 1 కోటి 29 లక్షల రూపాయల వ్యయంతో పలు కాలనీలలో బస్తీల్లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ తో కలిసి అభివృద్ధి పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.బాలాజీ ఎంక్లేవ్ మరియు నార్త్ కళ్యాణపురిలో నీ ఉద్యానవనాలలో వాకింగ్ ట్రాక్, వాచ్మెన్ రూమ్, చైన్ లింక్ ఫెన్సింగ్ , సీసీ కెమెరాలు, గజబు, బెంచీలు, మరియు గ్రీనరీ తో కూడిన చెట్ల మొక్కలు గార్డెనింగ్ పనులకు,బీరప్ప గడ్డ ప్రాంతంలో పలు వీధుల్లో లైబ్రరీ ఎదురుగా గల్లీలో, తులసి డాక్టర్ గల్లీలు సిసి రోడ్ల కు, బీరప్ప గడ్డ బస్తీ దావఖాన గల్లీలో మరియు బుచ్చిరెడ్డి ఇంటి ఎదురుగా గల్లి లో నూతన డ్రైనేజీ పైప్లైన్ ఏర్పాటు కు, సాయిరాం నగర్ కాలనీలో బాక్స్ డ్రీమ్ మరమ్మతుకు,
చిల్కానగర్ బొడ్రాయి వెనకాల గల్లీలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కార్పోరేటర్ గీతా ప్రవీణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు.
అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశలవారీగా అభివృద్ధి పనులను చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఎమ్మెల్యే ఎలక్షన్ లో ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా తీర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అభివృద్ధి పనులు ఒక యజ్ఞం లాగా చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని,
చిల్కానగర్ డివిజన్ కి అత్యధికంగా అభివృద్ధి పనులకు నిధులు సేకరించామని ఇప్పటికీ 105 కోట్ల రూపాయలు దాటాయని చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేరుస్తామని పెద్ద ఎత్తున నిధులు సేకరించే విషయంలో సహకరిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.
కార్యక్రమంలో డి ఈ. వెన్నెల గౌడ్, ఏ ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కాలనీల అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులు మహిళా నాయకురాలు, బస్తీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారునికి లైసెన్సు తప్పనిసరి ఎస్సై




**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి ,డిసెంబర్ 1 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మండల పరిధిలో ఉన్నటువంటి ప్రజలు ఎవరైన ఎలాంటి వాహనాలు కలిగి ఉన్నా ప్రతి ఒక్కరూ మీ యొక్క వాహనానికి సంబంధించిన లైసెన్స్ , ఇన్సూరెన్స్, ఆర్ సి మరియు ఇతర కాగితాలు కలిగి ఉండాలి, ఎవరైనా కాగితాలు లేకుండా రోడ్డుపైకి వచ్చి వాహనాలు నడిపితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకట్ రెడ్డి హెచ్చరించారు, సోమవారం నాడు తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని మాలిపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా పలువురి వాహనాల కు సంబంధించిన డాక్యుమెంట్ల ను పరిశీలించారు.


# నాచారం అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, డిసెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్లోని అభివృద్ధి పనులపై నాచారం డివిజన్ ఇంజనీరింగ్ అధికారులతో సోమవారం నాచారం డివిజన్ కు మంజూరైన పలు అభివృద్ధి పనుల విషయమై చర్చించడం జరిగింది. అలాగే జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశంలో మేయర్ ఇచ్చిన హామీ ప్రకారం కార్పొరేటర్ కు రెండు కోట్ల రూపాయల నిధుల విషయమై ప్రతిపాదనలు తయారు చేయించడం జరిగింది. డివిజన్లో ఎక్కడ కూడా ఏలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ. ఈ. వినీత్, వర్క్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్, నాచారం డివిజన్ బి ఆర్ ఎస్ మాజీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, సాయిజెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పేదోడిది కూలగొడుతున్నారు... ఉన్నోడికి వత్తాసు పలుకుతున్న అధికారులు

– మున్సిపల్ ఆదాయానికి గండి పెడుతున్న అధికారులపై చర్యలు తీసుకోకపోతే కోర్టుకు వెళ్దాం– బి ఆర్ ఎస్ నేత రాగిడి లక్ష్మారెడ్డి







**ఉప్పల్, డిసెంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** అక్రమ నిర్మాణాలపై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ రాజు కు ప్రజావాణిలో బిఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి రాగిడి లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ జీహెచ్ఎంసీ వారు పేదవారికి ఒక న్యాయం, ఉన్నవారికి మరొక న్యాయంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
పేదవారు రెండు రూముల కడితే కూల్చుతున్నారని ఉన్నవారు ఎన్ని అంతస్తులు నిర్మించిన వారి జోలికి వెళ్లకపోవడం పై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.
ఉప్పల్ టౌన్ ప్లానింగ్ అధికారులు హై కోర్టు ఆర్డర్ ను కూడా ధిక్కరిస్తున్నారని స్పష్టం చేశారు.
హైకోర్టు ఆర్డర్ ప్రకారం తూతూ మంత్రంగా అక్రమ కట్టడాల బిల్డింగులను సీజ్ చేస్తున్నారని, మరుసటి రోజు బిల్డింగ్ యధావిధిగా ఓపెన్ అవుతుందని పేర్కొన్నారు. స్పష్టంగా హైకోర్టు ఆర్డర్ ను ఉప్పల్ జీహెచ్ఎంసీ అధికారులు ధిక్కరిస్తూ, కొందరి కను చూపుల్లో పనిచేస్తున్నారని ఆరోపించారు.
ఉప్పల్ జీహెచ్ఎంసీ కి వచ్చే కోట్లాది రూపాయల ఆదాయం ఇల్లీగల్ గా ఎవరికి పోతుందో డిప్యూటీ కమిషనర్ ను నిలదీశారు.ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు గండి కొట్టే విధంగా ఉప్పల్ లో బారీగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టాలని, హైకోర్టు ఆర్డర్ ప్రకారం అధికారులు నడుచుకుంటూ, ప్రభుత్వానికి ఆదాయం చేకూరే విధంగా ఉప్పల్ జీహెచ్ ఎంసీ అధికారులు నడుచుకోవాలన్నారు. అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుంటే కోర్టుకు వెళ్తామని లోకాయుక్తలో ఫిర్యాదు చేస్తామని, ప్రభుత్వ సిఎస్ ను కలిసి ఉప్పల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరనున్నట్లు ఆయన వెల్లడించారు.

# హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలింగ్ పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా వీరమల్ల సురేష్ శెట్టి నియామకం



**హైదరాబాద్, డిసెంబర్ 01 ( నమస్తే హైదరాబాద్):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణా రాష్ట్రానికి చెందిన వీరమల్ల సురేష్ శెట్టి ని పాన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీరమల్ల సురేష్ శెట్టి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు చైర్మన్ మాధవ్ కు, నా నియామకానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు. పదవి స్వీకరించిన సందర్భంగా సంస్థ సభ్యులు, పలువురు పుర ప్రముఖులు వీరమల్ల సురేష్ శెట్టి ని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చిలుకానగర్ హరి హర క్షేత్రం శ్రీ చిలుకేశ్వర ఆంజనేయస్వామి దేవాలయం అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి

- సర్వసభ్య సమావేశంలో కమిటీ అధ్యక్షులు దాసరి కృష్ణ



**ఉప్పల్, డిసెంబర్ 01 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ హరిహర క్షేత్రం శ్రీ చిలుకశ్వేర అంజనేయు స్వామి దేవాలయం కమిటీ సర్వ సభ్య సమావేశం అధ్యక్షులు దాసరి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో ఆలయ పున్నరునిర్మాణము కోసం విరాళాల సేకరణ కోసం కమిటీ సభ్యుల సూచనలు, సలహాలు తీసుకోవడం జరిగింది. మరికొందరిని కమిటీలోకి తీసుకోవడం జరిగింది. రాబోయే రోజుల్లో విస్తృతంగా విరాళాలు సేకరించాలని కమిటీ సభ్యులు తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఆలయ అధ్యక్షులు దాసరి కృష్ణ మాట్లడుతూ ఆలయ నిర్మాణంకోసం సమయం ఇచ్చి పనిచేసేవారిని కలుపుకొని ముందుకు వెళ్లుతున్నామని దైవ కార్యంలో అందరూ పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక అధ్యక్షులు బూరుగుల రమేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి గోనె శ్రీకాంత్ ముదిరాజ్, కోశాధికారి అమృత్ రావు, ఉపాధ్యక్షులు రామచర్ల బాలరామ్, అశోక్ చారి, మాస శేఖర్, సలహాదారులు గోనె అంజయ్య, కార్యదర్శిలు రామచందర్, గూడ శ్రీశైలం, కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, వ్కెద్యుల వీరారెడ్డి, పెరుమాళ్ శివ కుమార్ ప్రచార కార్యదర్శిలు మడిపడిగే శ్రీనివాస్, పోలోజు శ్రీనివాస్ చారి, ఇంద్రరాల రమేష్, గోనె మల్లేష్, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 2,43,184 మందికి పింఛన్ల పంపిణీ



**నమస్తే హైదరాబాద్):** జిల్లాలో సోమవారం ఉదయం 8 గంటలకు పింఛన్ల పంపిణీ మొదలైంది. వర్షం పడుతున్నా సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించారు. మొత్తం 2,62,108మందికిగాను సాయంత్రం 7 గంటలకు 2,42,935 మందికి (92.78శాతం) రూ.104.16 కోట్లను పంపిణీ చేసినట్లు డీఆర్డీఏ పీడీ శోభన్‌బాబు, ఏపీడీ ప్రభావతి తెలిపారు. తిరుపతి నగరం జీవకోనలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పలువురు కార్పొరేటర్లు, కలెక్టర్ వెంకటేశ్వర్, ఇన్‌ఛార్జి జేసీ మౌర్య తదితరులు పింఛన్లను పంపిణీ చేశారు.

# ఎయిడ్స్ రహిత సమాజనికి కృషి చేయాలి శిఖా శాంసన్

**నమస్తే హైదరాబాద్):** ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు . సోమవారం అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పలనాడు జిల్లా క్రోసూరు మండలం ఎర్రబాలెంలో జరిగిన ప్రదర్శన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఎయిడ్స్ నిర్మూలన మన బాధ్యత అనే సందేశంతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా శాంసన్ హెచ్ఐవి బివ్యాధి వ్యాప్తికి కారణాలు, వ్యాధి లక్షణాలు వివరించారు అ సురక్షిత లైంగిక సంబంధాలు పెట్టుకోవడం, స్టెరలైజ్ చేయని సూది మందులు తీసుకోవడం, రక్తమార్పిడికి ముందు రక్త పరీక్షలు చేయకపోవడం, హెచ్ఐవి సోకిన తల్లి గర్భం దాల్చిన లేక ప్రసవించిన లేక రొమ్ము పాలు త్రాగిన శిశువుకు ఈ వైరస్ సోకుతుంది అన్నారు వేశ్యలు అపరిచితులతో అక్రమ లైంగిక సంబంధాలు ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు హెచ్ఐవి ఎయిడ్స్ లక్షణాలు బరువు తగ్గటం జ్వరం రాత్రులు చెమట పట్టటం అలసట కడుపునొప్పి దగ్గు ఆకలి నశించటం డయేరియా వాంతులు ఒళ్ళు నొప్పులు మింగటం ఇబ్బంది కావడంతో నొప్పి లాంటి పలు లక్షణాలు అని ఆయన పేర్కొన్నారు ప్రపంచ ఎయిడ్స్ దినం బి2025 థీమ్ గా "అవాంతరాలను అధిగమిస్తూ పరివర్తన దిశగా ప్రజా స్పందన కార్యాచరణ అమలు"అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉప్పు రజిని, ఆరోగ్య కార్యకర్త బి ధనలక్ష్మి, అంగన్వాడీ టీచర్ బి మల్లిక, ఆశా కార్యకర్తలు కే పార్వతి జె సుస్మిత, కే గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భీమ గాని మల్లేష్ గౌడ్ సునీత దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలు



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి సాయి నగర్ కాలనీ ఎస్ రావుల సిగ్నేచర్ అపార్ట్ మెంట్ లో భీమ గాని మల్లేష్ గౌడ్ , సునీత దంపతుల సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బందు మిత్రులు కుటుంబ సభ్యులు మరియు నమస్తే హైదరాబాద్ దినపత్రిక ఎడిటర్ గౌడిశాల సోమయ్య పద్మ దంపతులు హాజరై నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు ఇలాంటి మరెన్నో వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా

**నమస్తే హైదరాబాద్ :** శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, తాళ్లవలస గ్రామంలో డయేరియా కేసులు నమోదు కావడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారు. గ్రామంలోని పరిస్థితిని వైద్యారోగ్య శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. తాళ్లవలస గ్రామంలో శనివారం రాత్రి, ఆదివారం ఉదయం వరకు ఆరుగురు వ్యక్తులు అస్వస్థతకు గురవగా వారిని టెక్కలి ఆసుపత్రికి తరలించామని చెప్పారు. సోమవారం మరో ముగ్గురు ఆసుపత్రిలో చేరినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.బాధితులంతా వేర్వేరు కుటుంబాలకు చెందినవారని, ప్రస్తుతం ఆసుపత్రిలో ఐదుగురు చికిత్స తీసుకుంటున్నారని, వారు కోలుకుంటున్నారని తెలిపారు. ఇందులో ముగ్గురు డిశ్చార్జ్ అయినట్లు వెల్లడించారు. చిన్నారావు (70) అనే వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. చిన్నారావు మృతికి డయేరియా కారణం కాదని వైద్యారోగ్య శాఖ అధికారులు తెలిపారు. చిన్నారావు మూత్రపిండాల వ్యాధితో బాధపడేవాడని, మల్టీ ఆర్గాన్ డిస్-ఫంక్షన్ వల్ల గుండెపోటు వచ్చి మృతి చెందాడని వైద్యులు నిర్ధారించినట్లు అధికారులు తెలిపారు.గ్రామంలో ఒక బావి ద్వారా 5 పబ్లిక్ కుళాయిలకు, మరో 2 చేతి పంపుల ద్వారా నీటి సరఫరా జరుగుతోందని వివరించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా ఈ నీటిని పరీక్షించగా ఎక్కడా కలుషితం లేదని, నీరు తాగడానికి సురక్షితమేనని తేలిందని అధికారులు చెప్పారు. అయినప్పటికీ, ముందు జాగ్రత్త చర్యగా బావి నుంచి నీటి సరఫరాను నిలిపివేశామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.జిల్లా పంచాయతీ అధికారి, ఎస్ఈ క్షేత్రస్థాయిలోనే ఉండి పారిశుద్ధ్యం, నీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.




డయేరియా ప్రబలడానికి గల అసలు కారణాన్ని కనుగొనేందుకు డిప్యూటీ డీఎంహెచ్ఓ, ఎపిడెమియాలజిస్ట్ గ్రామంలోనే ఉండి పరిశీలిస్తున్నారని అధికారులు తెలిపారు. వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు.తాళ్లవలస గ్రామస్థులు ఎందుకు అనారోగ్యం పాలవుతున్నారో గుర్తించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రామస్థులకు సరఫరా అయ్యే నీటిలో ఎక్కడైనా మలినాలు కలుస్తున్నాయా లేక ఇతర కారణాలా అనేది విశ్లేషించాలని సూచించారు. గ్రామస్థులందరికీ సురక్షితమైన మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవడంతోపాటు సమీప గ్రామాలపైనా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## గ్రామ మండల స్థాయి నేతలు రాష్ట్ర నాయకులుగా ఎదగాలన్నదే టీడీపీ సిద్ధాంతమని వెల్లడి



**నమస్తే హైదరాబాద్ :** గ్రామ, మండల స్థాయి అధ్యక్షులు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి నేతలుగా, మంత్రులుగా ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని, విధానమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనసులు గెలుచుకునేలా పనిచేయాలని, స్థానిక ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఐక్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో భాగంగా నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని ఒక విశ్వవిద్యాలయంతో పోల్చారు. ఇక్కడ కష్టపడి పనిచేసే వారికి ఉన్నతమైన అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. "2012లో మంత్రి నిమ్మల రామానాయుడు ఒక మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. ఈ రోజు ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా ఎదగాలి. పార్టీ లేకపోతే మనకు గుర్తింపు లేదు. ఈ విషయాన్ని ఎవరూ విస్మరించకూడదు. పార్టీయే సుప్రీం" అని ఆయన ఉద్ఘాటించారు. పార్టీలో ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే సర్దుకుపోవాలని, అలక వీడి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రతీ ఒక్కరూ దాన్ని తు.చ. తప్పకుండా పాటించాలన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలన ఎంత రాక్షసంగా ఉందో ప్రజలందరూ చూశారని లోకేశ్ గుర్తుచేశారు. "మనం ఒక సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. గతంలో ఒక్క అనంతపురం జిల్లాలోనే 67 మంది టీడీపీ కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. అందరం ఒకే లక్ష్యంతో పనిచేస్తేనే విజయాలు సాధిస్తాం" అని ఆయన అన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.అహంకారం వద్దని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మనం ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. ప్రజల హృదయాలను గెలుచుకోవాలి అని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని లోకేశ్ ఆదేశించారు. ముఖ్యంగా, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెన్షన్లను రూ. 4,000కు పెంచిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తాను వారంలో ఒకరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, నేతల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతిఒక్కరూ 'మై టీడీపీ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, పార్టీ కార్యక్రమాల సమన్వయం ఇకపై యాప్ ద్వారానే జరుగుతుందని తెలిపారు. "కష్టపడకుండా ఫలితం రాదు. నేను పాదయాత్ర చేయడం వల్లే ఈ స్థాయికి వచ్చాను. మీరందరూ కష్టపడితేనే పార్టీకి, మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది" అని మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా తరగతులకు సుమారు వంద మంది మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, పలువురు సీనియర్ నేతలు వారికి పార్టీ సిద్ధాంతాలు, బాధ్యతలపై మార్గనిర్దేశం చేశారు.

### ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై

## ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం




**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు1ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఏపీ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోకి ఏపీఎస్ ఆర్టీసీ ఉద్యోగ సంఘాలను, ఎన్ఎంయూఏ, ఎంప్లాయీస్ యూనియన్లను చేర్చింది రాష్ట్ర ప్రభుత్వం. రెండు ప్రధాన సంఘాలకు ఉద్యోగుల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లో సభ్యత్వం మంజూరు చేసింది. సభ్యత్వం మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది ప్రభుత్వం. ఈమేరకు ఉత్తర్వులు జారీ చేశారు జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ ఎస్ రావత్. సభ్యత్వం రావడంతో ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు సత్వరమే పరిష్కారమయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగ సంఘాలతో జరిపే చర్చల్లో ఆర్టీసీ ఉద్యోగ సంఘాలు పాల్గొనే సదుపాయం కల్పించింది. ఉద్యోగుల సర్వీసు రూల్స్, పదోన్నతులు తదితర సమస్యలను నేరుగా ప్రభుత్వానికి తెలియజేసే అవకాశం ఉంది. ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంతో చర్చించేందుకు అవకాశం కల్పించింది. సభ్యత్వం మంజూరుపై సీఎం చంద్రబాబుకు ఎన్ ఎంయూఏ, ఎంప్లాయీస్ యూనియన్ల నేతలు ధన్యవాదాలు తెలిపారు.

## వైసీపీకి షాక్! విడదల రజిని సడన్‌గా పార్టీ మార్పు

**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి విడదల రజని పార్టీ మారేందుకు సిద్ధమవుతున్నారన్న వార్తలు రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీశాయి. ఆమె వైసీపీకి గుడ్‌బై చెప్పబోతున్నారా? మరో పార్టీలో ఎంట్రీకి రెడీ అవుతున్నారా? అన్న ప్రశ్నలకు 'అవును' అనే సంకేతాలే వినిపిస్తున్నాయి.తాజాగా బయటకు వచ్చిన లీకుల ప్రకారం, ఈ సమాచారాన్ని మీడియాకు అందించింది రజని సన్నిహిత వర్గమేనన్న ప్రచారం కూడా ఉంది. మరి రజని ఎందుకు పార్టీ మారాలని ఆలోచిస్తున్నారో తెలుసుకుంటే ఆశ్చర్యం కలగొచ్చు.ఇటీవలి ఎన్నికల్లో ఆమె గుంటూరు వెస్ట్ నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. గతంలో చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి గెలిచిన రజనికి జగన్ హఠాత్తుగా గుంటూరు వెస్ట్‌ను కేటాయించడం ఆమెకు పెద్ద షాక్ అయ్యింది. అక్కడ ఆమె ఘోరంగా ఓడిపోయారు. ఫలితాల నుండి కోలుకున్న రజని, చర్చల అనంతరం మళ్లీ తన పాత బలమైన స్థలం చిలకలూరిపేట నుంచే పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు.అయితే ఇటీవల పార్టీ హైకమాండ్ నుంచి రజని ఊహించని ఆదేశం అందుకుంది. చిలకలూరిపేట స్థానాన్ని ఖాళీ చేసి, 2029లో రేపల్లె నుంచి పోటీ చేసేలా వ్యూహరచన చేసుకోవాలని సూచించారట సజ్జల. రేపల్లెలో వరుస విజయాలతో మంత్రిగా దూకుడు మీదున్న అనగాని సత్యప్రసాద్‌ను ఎదుర్కోవాలంటే రజనియే సరైన ప్రత్యర్థి అని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. కానీ గతంలో చిలకలూరిపేట నుంచి గుంటూరు వెస్ట్ ఇప్పుడు అక్కడి నుంచి రేపల్లెకు తరలించాలనే ఈ నిర్ణయం ఆమెకు నచ్చడం లేదట. తన అసలు కార్యక్షేత్రంగా ముద్ర వేసుకున్న పేటను విడిచి వెళ్లాలన్న ఆలోచన రజనిని అసహనానికి గురిచేస్తోందని అంటున్నారు. దీంతోనే ఆమె పార్టీ మారే దిశగా అడుగులు వేస్తున్నారన్న ప్రచారం



బలపడుతోంది.ఏ పార్టీ వైపు ఆమె మొగ్గు చూపుతారో ఇంకా స్పష్టత లేదు. అయితే వైసీపీకి గుడ్‌బై చెప్పే నిర్ణయం తీసుకున్నట్లు లీకులు వస్తుండటం రాజకీయంగా ఆసక్తికర మలుపు తీసుకొచ్చింది. ఈ లీకుల వెనుక రజని టీమ్ చేతులే ఉన్నారని మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.జగన్ తీసుకుంటున్న నిర్ణయాలు తలా తోకగా మారడంతో, తన రాజకీయ భవిష్యత్తునే పణంగా పెట్టుకున్నట్టు అనిపిస్తోందని రజని భావిస్తున్నారట. ఇక పార్టీ హైకమాండ్ దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి.

## పత్తి రైతుకు కష్టకాలం!




**నమస్తే హైదరాబాద్ :** కుక్కునూరు, డిసెంబరు 1 పత్తి రైతాంగాన్ని కష్టాలు చుట్టు ముట్టాయి. ఒకవైపు ప్రకృతి ప్రకోపం, మరోవైపు కూలీల కొరత, గిట్టు బాటు ధర లేకపోవడంతో మూడేళ్లుగా రైతులు నష్టాల్లో కూరుకుపోతున్నారు. కుక్కునూరు, వేలేరు పాడు మండలాల్లో ఈ ఏడాది దాదాపు ఐదువేల ఎకరాల్లో పత్తి సాగైంది. సాగు కాలం ఆరంభం నుంచి వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆగస్టు నుంచి విస్తారంగా వర్షాలు కురవడంతో తెగుళ్లు,చ పత్తికాయ నల్లగా మారడం, పూత, పిందె రాలి పోవ డం, కాసిన పత్తి నేల రాలిపోవడం వంటి సమస్యలు ఎదుర్కొన్నారు. పంటను కాపాడుకోవడానికి రైతాం గం తీవ్రంగా శ్రమించారు. తీరా దిగుబడి వచ్చేసరికి కుదేలయ్యారు. ఎకరానికి 10- 15 క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా ప్రస్తుతం ఎకరానికి ఐదు క్వింటాళ్లలోపే దిగుబడి వస్తోంది. ఇదే సమయంలో అక్టోబరులో తుపాన్ కారణంగా పత్తి నల్లబారడంతో పాటు పుచ్చు ఏర్పడింది. ఈ కారణంగా ధర తగ్గింది. ప్రస్తుతం క్వింటా ధర రూ.5 వేల నుంచి రూ.6 వేల లోపు కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం జంగా రెడ్డిగూడెంలో సీసీఐ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం క్వింటా పత్తికి రూ.8110 మద్దతు ధర ప్రకటించింది. అయితే కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు స్లాట్ బుక్ చేసుకుని పత్తి అమ్మకాలు చేసుకోవాలి. రైతులకు ఈ యాప్‌పై అవగాహన లేక స్థానికంగానే పండిన పత్తి అమ్ముకుంటూ నష్ట పోతున్నారు. ప్రస్తుతం కూలీల కొరతను ఎదుర్కొంటున్నారు.

## పవన్ కళ్యాణ్ 2025 లో గ్రాఫ్ పెంచిన స్టార్ - డిప్యూటీ సీఎం నుంచి బీజేపీ అస్త్రం వరకు



**నమస్తే హైదరాబాద్ :**రెండేళ్ల క్రితం వరకు ఏపీ రాజకీయాల్లో పవన్ కళ్యాణ్ ప్రస్తావన రావడం అంటే "నాన్-సీరియస్ పొలిటిషన్" లేదా "పార్ట్-టైమ్ రాజకీయ నాయకుడు" అనే అభిప్రాయమే ఎక్కువగా వినిపించేది.కానీ, గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆ మాటలు మరలా వినిపించేందుకు విపక్షాలకు ధైర్యం రాలేదు. కారణం స్పష్టమే: ఎన్నికలకు ముందు బీజేపీ, టీడీపీ కూటమి ఏర్పాటు చేసి, 100 శాతం విజయశాతం సాధించడం. ఆ తర్వాత డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన పవన్ ఇప్పుడు బీజేపీకి కీలక అస్త్రంగా మారి, రాజకీయ రంగంలో తన ప్రభావాన్ని చూపుతున్నారు.రాష్ట్రంలో వైసీపీ పాలనకు వ్యతిరేకంగా గళమెత్తిన చంద్రబాబుకి పవన్ అగ్నికి వాయువుగా సహకరిస్తున్నారు. వీరిద్దరూ కలిసి కూటమి ఏర్పాటు చేస్తే ఫలితం ఎంతటి ప్రభావవంతంగా ఉంటుందో 2014లో కూడా చూశాం. ఈ అనుభవంతో, ఈసారి పవన్ మరియు చంద్రబాబు బీజేపీని కూటమి భాగంగా మార్చి పోటీ చేయాలని నిర్ణయించడంతో, వైసీపీ తాము గమనించలేని స్థితికి చేరిపోయింది.డిప్యూటీ సీఎంగా, పంచాయతీరాజ్, అటవీశాఖల మంత్రిగా పవన్ త్రిపాత్రాభినయం చేస్తున్నారు. గత ఏడాది కాలంలో పల్లె పండుగల నుంచి శేషాచలం అడవుల్లో ఎర్రచందనం దొంగలపై పర్యటనల వరకు ఆయన ప్రతిసారీ తన ఉనికిని చాటుకున్నారు. మొదట్లో మంత్రిగా బాధ్యతలు పరిమిత రివ్యూలకు మాత్రమే ఉండగా, తరువాత క్షేత్రస్థాయిలో వరుస టూర్లతో, పవన్ సామూహికంగా దుమ్ముదులుపుతున్నారు. ఆయన ఎక్కడికి వెళ్తే అక్కడ ప్రభుత్వ యంత్రాంగం కూడా కదులుతోంది, కేబినెట్లో ఆయన ప్రశ్నిస్తే నిర్ణయాలు మారుతున్నాయి.

# క్రీడా విభాగంపై 'మహా' నిర్లక్ష్యం

**ఏడాదిన్నరగా స్పోర్ట్స్ డైరెక్టర్ పోస్టు ఖాళీ**
**ఇన్‌చార్జిగా వర్క్ ఇన్‌స్పెక్టర్ స్థాయి ఉద్యోగికి బాధ్యతలు**
**జీవీఎంసీ ఆధీనంలో విలువైన స్టేడియం, మైదానాలు**
**మరమ్మతుల పేరుతో ఏళ్లుగా సాగుతున్న పనులు**
**నిలిచిపోయిన సమ్మర్‌క్యాంప్‌లు, క్రీడాశిక్షణ శిబిరాలు**
**పిల్లల్లో క్రీడల పట్ల కొరవడుతున్న ఆసక్తి**



**నమస్తే హైదరాబాద్ :** మహా విశాఖ నగరపాలకసంస్థ (జీవీఎంసీ)లో అత్యంతకీలక క్రీడా విభాగంపై అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో నిత్యం క్రీడాపోటీలు, పిల్లలకు శిక్షణ శిబిరాలు, డిపార్టుమెంట్ గేమ్స్, కార్పొరేటర్లకు క్రీడాపోటీల తో నిత్యం సందడిగా ఉండే క్రీడా విభాగం ఇప్పుడు స్తబ్ధుగా మారిపోయింది. ఆ విభాగాన్ని కమిషనర్ ఆదేశాల మేరకు నడిపించే డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ పోస్టు ఏడాదిన్నరగా ఖాళీగా ఉంది. వర్క్ఇన్‌స్పెక్టర్ స్థాయి ఉద్యోగికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించడంతో నగరంలో క్రీడాభివృద్ధికి, పిల్లల్లో క్రీడలపట్ల ఆసక్తి పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నగరంలో పిల్లలకు క్రీడలపట్ల ఆసక్తిపెంచడంతో పాటు క్రీడల్లో నైపుణ్యం కలిగినవారికి మరింత ఉన్నత మైన శిక్షణ ఇచ్చి ఉత్తమంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ ప్రత్యేకంగా క్రీడావిభాగాన్ని ఏర్పాటుచేసింది. నగరంలోని కీలకప్రాంతాల్లో రూ.కోట్లు ఖర్చుపెట్టి స్టేడియంలు, ఇండోర్ స్టేడియంలు, మైదానాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను నిర్మించింది. ఆయా చోట్ల నగరవాసులు, యువత, వర్ధమాన క్రీడాకారులు సాధన చేయడం, శిక్షణ పొందడంతోపాటు వ్యాయామం చేసుకునే సదుపా యాలను కల్పించింది. కొన్నిచోట్ల నామమాత్రపు రుసుముతో, మిగిలిన చోట ఉచితంగానే ప్రవేశం కల్పిస్తున్నారు. క్రీడలపట్ల ఆసక్తి కలిగిన చిన్నారులను ప్రైవేటు అకాడమీలు, కోచింగ్‌సెంటర్లలో చేర్చితే భారీగా ఫీజులు చెల్లించాలి. ఇది సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు భారం. అలాంటివారికి జీవీఎంసీ పరిధిలోని స్టేడియంలు, మైదానాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల్లో నామమాత్రపు ఫీజుతో నిపుణులైన కోచ్‌లు శిక్షణ ఇచ్చేవారు. అయితే జీవీఎంసీకి ప్రత్యక్షంగా కోచ్‌లు లేకపోవడంతో కరాటే, బాక్సింగ్, షటిల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, స్విమ్మింగ్, కబడ్డీ అసోసియేషన్ల ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించడం, తరచూ క్రీడాపోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని పెంపొందించేవారు. ఫలితంగా మిగిలిన చిన్నారుల్లో క్రీడలపట్ల ఆసక్తి పెరిగేది.

జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏటా వేసవిలో సమ్మర్‌స్పోర్ట్స్ పేరుతో అనేక క్రీడాంశాల్లో తర్ఫీదు ఇవ్వడం, స్నాక్స్, పౌష్టికాహారం అందించడం, క్రీడాపరికరాలు, సామగ్రిని సమకూర్చేవారు. జీవీఎంసీ ఉద్యోగుల్లో స్నేహభావంతో పాటు పనిఒత్తిడి నుంచి ఉపశమనం లభించేలా ఏటా క్రీడాపోటీలు నిర్వహిస్తుంటారు. కార్పొరేటర్లకు కూడా ఈ పోటీలు జరిగేవి. ఈ నేపథ్యంలో జాయింట్ డైరెక్టర్ స్థాయి అధికారిని స్పోర్ట్‌డైరెక్టర్‌గా నియమించి నగరంలో క్రీడాభివృద్ధికి జీవీఎంసీ కృషిచేసింది.అయితే స్పోర్ట్స్ డైరెక్టర్‌గా పనిచేసిన వై.శ్రీనివాసరావు ను ప్రభుత్వం ఏడాదిన్నర కిందట బదిలీచేసింది. ఆ స్థానంలో ఎవరినీ నియమించకుండా, వర్క్ఇన్‌స్పెక్టర్ స్థాయి ఉద్యోగికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించి అధికారులు చేతులు దులిపేసుకున్నారు. అతని ప్రతిపాదనలు, సూచనలను ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం, చిరుద్యోగి కావడంతో క్రీడావిభాగంలోని సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లే సాహసం చేయలేకపోవడంతో క్రీడారంగం కుదేలయింది. గత ఏడాది వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను నిర్వహించలేదు. ఉద్యోగులకు, కార్పొరేటర్లకు ఆటలపోటీలు జరగలేదు. ఏడాదిన్నరలో జీవీఎంసీ ఆధ్వర్యంలో క్రీడాపోటీలు నిర్వహించకపోవడం పరిస్థితికి అద్దం పడుతోంది.

12 చోట్ల క్రీడా ప్రాంగణాలుజీవీఎంసీకి 12 చోట్ల క్రీడా ప్రాంగణాలున్నాయి. భీమిలి మునిసిపల్ ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలు ఉన్నాయి. జోన్-3 పరిధిలో రేసపువానిపాలెం వద్ద స్వర్ణభారతి ఇండోర్‌స్టేడియం, పెదవాల్తేరు రైతుబజార్ వెనుక లాన్‌టెన్నిస్ స్పోర్ట్స్‌కాంప్లెక్స్, ఎంవీపీ కాలనీ సెక్టార్-4లో రాజీవ్‌గాంధీ ఇండోర్ స్టేడియం, వన్‌టౌన్‌లో ఇందిరాప్రియదర్శిని మునిసిపల్ స్టేడియం, గాజువాక వికాస్‌నగర్‌లో రాజీవ్ ఇండోర్ క్రీడా ప్రాంగణం, శ్రీహరిపురం కోరమండల్‌గేట్ ఎదురుగా అవుట్‌డోర్ క్రీడాప్రాంగణం, అనకాపల్లిలో ఎన్టీఆర్ అవుట్‌డోర్ స్టేడియం, రాజీవ్‌గాంధీ ఇండోర్‌స్టేడియం , ఆర్కేబీచ్ వద్ద జీవీఎంసీ ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్, ఎంవీపీకాలనీలో స్మార్ట్‌సిటీకింద నిర్మించిన స్పోర్ట్స్ ఎరీనా ఉన్నాయి. వీటి నిర్వహణకు ఉద్యోగులు, వసతులు ఉన్నప్పటికీ జీవీఎంసీ అధికారులపై స్వార్థ్యం, వారిపై వచ్చిన ఒత్తిళ్లకు తలొగ్గి కీలకమైన ఎంవీపీకాలనీలోని స్పోర్ట్స్ ఎరీనా, బీచ్‌రోడ్డులోని ఆక్వాస్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రైవేటుకు అప్పగించేయడంతో సామాన్యులు శిక్షణ పొందలేని పరిస్థితి ఏర్పడింది. స్వర్ణభారతి ఇండోర్‌స్టేడియం, అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియం, గాజువాక వికాస్‌నగర్‌లోని రాజీవ్ ఇండోర్ క్రీడాప్రాంగణం, భీమిలిలోని మునిసిపల్ ఇండోర్‌స్టేడియం ఏళ్లుగా ఆధునికీకరణ పేరుతో మరమ్మతులు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కమిషనర్ కేతన్‌గార్గ్ స్వర్ణభారతి పనులను పరిశీలించి ఆగ్రహం వ్యక్తంచేశారు. 20 రోజుల్లో పూర్తిచేయాల్సిందేనని స్పష్టంచేశారు.



**నమస్తే హైదరాబాద్ :** ఏలూరు జిల్లా కైకలూరు:: ముదినేపల్లి మండలంలోని పలు గ్రామాలలో ఫింక్షన్ పంపిణి కార్యక్రమాల్లో పాల్గొన్న కొడాలి వినోద్ ముదినేపల్లి మండలంలో ముదినేపల్లి, చినకామనపూడి,పెదకా మన పూడి, చిగురు కోట, గ్రామాల్లో నియోజికవర్గం తెలుగుదేశంపార్టీ కో కన్వీనర్ కొడాలి వినోద్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అర్హులైన లబ్ధిదారులకు ఇంటి,ఇంటికి వెళ్లి పెన్షన్ అందజేశారు ప్రభుత్వ పథకం ద్వారా పేద,వికలాంగులు,ఒంటరి మహిళలు,వృద్ధులకు చంద్రన్న అందరి అవసరాలకి, భరోసా కల్పిస్తూ వారి,వారి అవసరాలకి,జీవన భృతిని కల్పిచటనికి ప్రజలకి ఎంతొ మేలుచేయాలని నిర్ణయం తీసుకోని వున్నతంగా జీవించాలని ఫింక్షన్ ని అందించటానికి తెలుగుదేశం ప్రభుత్వం,ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వం ఫింక్షన్ మంజూరు చేసి ప్రజలు కళ్లల్లో ఆనందాన్ని నింపిన ఘనత చంద్రన్నదే నని అన్నారు .ఈ కార్యక్రమంలో యూనిట్,బూత్ ఇన్చార్జి లు,గ్రామ మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీలో వారందరికీ త్వరలోనే పింఛన్లు.. మంత్రి కీలక ప్రకటన

**నమస్తే హైదరాబాద్ :** హెచ్ఐవీ బాధితులకు ఏపీ ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. హెచ్ఐవీ బాధితులకు త్వరలోనే పింఛన్లు అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. రాష్ట్రంలో సుమారుగా 42 వేల మంది హెచ్ఐవీ బాధితులకు ప్రభుత్వం పింఛన్లు అందిస్తోందని మంత్రి వివరించారు. అర్హులైన మిగతా వారికి కూడా త్వరలోనే పింఛన్లు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ఎయిడ్స్/హెచ్ఐవీపై అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. హెచ్ఐవీ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నాయని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . అవగాహనతోనే ఎయిడ్స్/ హెచ్ఐవీకి దూరంగా ఉండొచ్చని సూచించారు.మరోవైపు ఐటీ ఉద్యోగుల్లో హెచ్ఐవీ కేసులు పెరుగుతూ ఉండటం పట్ల సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. లగ్జరీ లైఫ్, డ్రగ్స్ వాడకం వంటి కారణాలతోనే ఈ తరహా ధోరణి కనిపిస్తోందన్నారు. జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ పరిశీలనలో సాఫ్ట్ వేర్ ఉద్యోగుల్లో హెచ్ఐవీ వ్యాప్తి పెరుగుతున్నట్లు తేలిందని.. ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ కూడా ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని.. సేఫ్ సెక్స్ విధానాలు పాటించాలన్నారు. మరోవైపు హెచ్ఐవీ బాధితుల్లో ఎవరైనా అనారోగ్యానికి గురైన సందర్భంలో వారికి ఆపరేషన్లు చేయాల్సి వస్తే.. కొంతమంది వైద్యులు నిరాకరిస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో డీఎంఅండ్ హెచ్ ఓలకు ఫిర్యాదు చేసి సహాయం పొందవచ్చని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైతే తమ దృష్టికి తేవాలని సూచించారు. 2030 నాటికల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎయిడ్స్‌రహిత రాష్ట్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీ వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు.



హెచ్ఐవీ కొత్త కేసులను నియంత్రించడంలో ఏపీ తొలి స్థానంలో ఉందని.. 2030 నాటికి కొత్త కేసులు లేకుండా చూడాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. హెచ్ఐవీ బాధితుల్లో 42 వేలమందికి పింఛన్లు ఇస్తున్నామన్న మంత్రి... 95 వేల దరఖాస్తులు వచ్చాయని.. వాటిని పరిశీలించి అర్హులైన వారికి పింఛన్లు అందిస్తామని ప్రకటించారు.

# విజయవాడకు వెళ్లే ఆ ఏసీ బస్సుల ఛార్జీలు 20 శాతం తగ్గింపు



**నమస్తే హైదరాబాద్ :** ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు ఏపీఎస్ఆర్టీసీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతూ ఉంటుంది. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ వస్తోంది. అలాగే ప్రయాణాల్లో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా.. క్షేమంగా గమ్యానికి చేర్చేలా ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకు సాగుతుంటుంది ఆర్టీసీ. తాజాగా దూర ప్రాంత ప్రయాణికుల కోసం ఏపీఎస్ఆర్టీసీ ఓ బంపరాఫర్‌తో ముందుకు వచ్చింది. ఇంద్ర ఏసీ బస్సు ఛార్జీలు తగ్గించింది. అయితే ఇది ఇన్ని రూట్లలోనూ కాదండోయ్.. కేవలం ఒక్క రూటులో మాత్రమే... శ్రీకాకుళం విజయవాడ మార్గంలో నడిచే ఇంద్ర ఏసీబస్సు ఛార్జీలను ఏపీఎస్ఆర్టీసీ తగ్గించింది. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చింది. ఈ విషయాన్ని శ్రీకాకుళం జిల్లా ప్రజా రవాణా అధికారులు వెల్లడించారు. శ్రీకాకుళం - విజయవాడ మార్గంలో తిరిగే ఇంద్ర ఏసీబస్సు ఛార్జీలను20 శాతం మేరకు తగ్గించినట్లు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం శ్రీకాకుళం - విజయవాడ ఇంద్ర ఏసీ బస్సు ఛార్జీ 928 రూపాయలుగా ఉంది. అయితే20 శాతం మేరకు తగ్గించడంతో ఈ ఛార్జీ ఇప్పుడు రూ.743 అవుతుందని అధికారులు చెప్తున్నారు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చిందని.. డిసెంబర్ 31 వరకూ అమల్లో ఉంటుందని ఏపీఎస్ఆర్టీసీ అధికారులు వెల్లడించారు. మరోవైపు శ్రీకాకుళం - విజయవాడ (2967) ఇంద్ర ఏసీ బస్సు.. ప్రతిరోజూ సాయంత్రం ఆరు గంటలకు శ్రీకాకుళం నుంచి బయల్దేరుతుంది. అలాగే విజయవాడ - శ్రీకాకుళం ( 2968) బస్సు ప్రతిరోజూ రాత్రి 7 గంటల 15 నిమిషాలకు విజయవాడ నుంచి శ్రీకాకుళం బయల్దేరి వెళ్తుంది. ఈ రెండు బస్సులలో ప్రస్తుతానికి ఛార్జీలను తగ్గించారు. దూరప్రాంత ప్రయాణాలు చేసేవారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. అయితే చలికాలం కావటంతో ఏసీ బస్సులలో డిమాండ్ తగ్గినట్లు తెలుస్తోంది. దీంతో ప్రయాణికులను ఆకర్షించేందుకు అధికారులు ఛార్జీలను తగ్గించినట్లు సమాచారం. మరోవైపు జనవరి నెల ప్రారంభమైన తర్వాత సంక్రాంతి సీజన్ రానుండటంతో టికెట్ ఛార్జీలను మళ్లీ సాధారణంగా మార్చే అవకాశాలు కూడా ఉన్నాయి.

# ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ మళ్లీ విధుల్లోకి,,,,డీజీపీ ఉత్తర్వులు

**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన అనంతపురం జిల్లాకు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ మళ్లీ విధుల్లోకి చేరారు. ప్రకాష్‌ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఏపీ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డీజీపీ ఆఫీసు నుంచి ఆర్డర్స్ తీసుకున్న ఆయన.. అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్‌ను కలిశారు. తిరిగి విధుల్లోకి చేరారు. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వానికి, పోలీస్ ఉన్నతాధికారులను ప్రకాష్ కృతజ్ఞతలు తెలియజేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో కానిస్టేబుల్ ప్రకాష్ మీద క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. పోలీస్ సిబ్బందికి రావాల్సిన బకాయిలను డిమాండ్ చేస్తూ ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాష్ అప్పట్లో ధర్నా చేశారు. దీంతో అతన్ని క్రమశిక్షణ రాహిత్యం కింద పోలీస్ ఉన్నతాధికారులు ఉద్యోగం నుంచి తొలగించారు. అయితే చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రకాష్‌ను విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించింది. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ సారి శ్రీసత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి పర్యటనకు వచ్చారు. అయితే జగన్ పర్యటన సమయంలో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉన్న ప్రకాష్.. అనంతపురంలో ఆమరణ దీక్ష చేశారు. 70 వేల మంది పోలీసులకు ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించండి సీఎం సార్ ప్లీజ్ అంటూ ప్రకాష్ ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ విషయం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అనంతర కాలంలో వివిధ ఆరోపణలు రావటంతో.. ప్రకాష్‌ను క్రమశిక్షణారాహిత్యం కింద విధుల నుంచి తప్పించారు. ఇన్నిరోజులుకి తిరిగి మళ్లీ



ఆయన తన ఉద్యోగంలో చేరారు. అయితే ఉద్యోగం కోల్పోయిన తర్వాత ప్రకాష్ పలుసార్లు వార్తల్లో నిలిచారు. ఉన్నతాధికారులు తనపై కుట్ర చేశారంటూ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా చేశారు. చట్టవిరుద్ధంగా తనను విధుల నుంచి తొలగించారని.. తప్పుడు స్టేట్‌మెంట్లు ఆధారంగా తనపై చర్యలు తీసుకున్నారని ఆరోపించారు. పోలీసులకు రావాల్సిన బకాయిలు అడిగినందుకే విధుల నుంచి తొలగించారంటూ ఆరోపించడం అప్పట్లో ప్రాధాన్యం సంతరించుకుంది.

# డేంజర్ స్క్రబ్ టైఫస్





**నమస్తే హైదరాబాద్ :** విజయవాడ, డిసెంబరు 1జీజీహెచ్‌లో నెలకు కనీసం ఐదు నుంచి పది స్క్రబ్ టైఫస్ కేసులు నమోదవుతున్నాయి. జిల్లావ్యాప్తంగా కనీసం రోజుకు ఐదుగురు ఈ బ్యాక్టీరియా బారిన పడుతున్నారు. వీరిలో అధికంగా వ్యవసాయ పనులు చేసేవారు ఉన్నారని వైద్యులు చెబుతున్నారు. స్క్రబ్ టైఫస్ కేసు జీజీహెచ్‌కు మొదటిసారిగా 2008లో వచ్చింది. నాటి నుంచి క్రమంగా కేసులు పెరుగుతున్నాయని వైద్యులు వెల్లడించారు. ఈ బ్యాక్టీరియా బారిన పడినవారికి తీవ్రమైన జ్వరం వస్తుందని, అయితే చాలామందికి ఇటువంటి వ్యాధి ఉందని తెలియకపోవడం వల్లే ఇబ్బంది పడుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ బ్యాక్టీరియా కుట్టిన రెండు రోజుల్లోనే తీవ్రమైన జ్వరం రావడంతో పాటు కళ్లు పసుపు రంగులోకి మారతాయి. మొదట్లో టైఫాయిడ్, మలేరియా అనుకుని వాటికి సంబంధించిన మందులు వాడతారని, రోజులు గడవడం వల్ల తీవ్రత ఎక్కువవుతుందని వైద్యులు తెలిపారు. వ్యాధి నిరోధకశక్తి తక్కువగా ఉన్నవారిలో ఇది తీవ్రప్రభావం చూపుతుందని పేర్కొంటున్నారు. జ్వరం వచ్చిన 72 గంటల్లోనే మలేరియా, టైఫాయిడ్‌తో పాటు స్క్రబ్ టైఫస్, లెప్టోస్పైరోస్ పరీక్షలు చేయించుకోవాలని సూచిస్తున్నారు. ఈ వ్యాధికి ప్రత్యేకంగా మందులు లేవని, దీర్ఘకాలంగా యాంటీ బయోటిక్ వాడితే తగ్గుతుందని అంటున్నారు.

స్క్రబ్ టైఫస్ లక్షణాలు స్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా కుట్టిన రెండు రోజుల్లోనే తీవ్రమైన జ్వరం వస్తుంది. రోజులు గడుస్తున్న కొద్దీ జ్వర తీవ్రత పెరగడంతో పాటు కళ్లు పసుపు రంగులోకి మారతాయి. ఇలా కొంతకాలానికి అవయవాలపై ప్రభావం చూపుతుంది. కాలేయంపై ప్రభావం చూపడం వల్ల వాంతులు, విరేచనాలు అవుతాయి. కొంతకాలానికి కిడ్నీలపై ప్రభావం చూపి డయాలసిస్‌కు దారితీస్తుంది. తీవ్రమైన అలసట, తల తిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బ్యాక్టీరియా కుట్టిన ప్రాంతంలో కొంతమందికి చిన్నపుండులా ఏర్పడుతుంది. మరికొంతమందికి అది కూడా ఉండదు. అపరిశుభ్ర ప్రదేశంలోనే ఉంటుందిస్క్రబ్ టైఫస్ బ్యాక్టీరియా ఎక్కువగా అపరిశుభ్ర ప్రదేశాల్లో ఉంటుంది. ఇటువంటి ప్రదేశాల్లో దొర్లాడిన జంతువులు మానవ సంచారంలోకి రావడంతో బ్యాక్టీరియా వాటితో పాటే వస్తుంది. జంతువులు రాల్చిన చోట చెప్పులు లేకుండా నడిచినా, కూర్చున్నా మనుషుల్ని కుడతాయి. ముఖ్యంగా రైతులు వీటి పట్ల జాగ్రత్తగా ఉండాలి. పొలాల్లోకి వెళ్లే రైతులు షూ, చెప్పులు వేసుకోవాలి. ఈ బ్యాక్టీరియా కుట్టిన రెండు రోజుల్లోనే తీవ్రమైన జ్వరం వస్తుంది. ఆ తర్వాత మలేరియా, టైఫాయిడ్‌తో పాటు స్క్రబ్‌టైఫస్ పరీక్ష చేసుకోవాలి.

# సీఎం టూర్ సూపర్ సక్సెస్

**ఉంగుటూరుకు వరాల జల్లు**
**రోడ్లు, కాలేజీ భవనాలు నిర్మిస్తాం**
**త్వరలోనే చింతలపూడి ఎత్తిపోతలు పూర్తి చేస్తాం**
**వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తాం**
**పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు కల్పిస్తాం**
**సమస్యలపై సీఎంకు ఎమ్మెల్యే ధర్మరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని నివేదన**
**ఉంగుటూరులో ఉత్సాహంగా సాగిన సీఎం చంద్రబాబు పర్యటన**



**నమస్తే హైదరాబాద్ :** ఏలూరు/ఉంగుటూరు/నిడమర్రు, డిసెంబరు 1రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలో సోమవారం నిర్వహించిన పర్యటన సూపర్ సక్సెస్ అయ్యింది. పర్యటన ఆసాంతం ఉల్లాసంగా.. ఉత్సాహంగా సాగింది. ఆయనను చూసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో పొలం గట్ల మధ్య నుంచి పరు గులు పెట్టి వచ్చారు. ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయ లుదేరిన ఆయన ఉదయం 11.40 గంటలకు నల్లమాడు చేరుకున్నారు. అక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. గోపీనాథపట్నం వెళ్లి అక్కడ కిడ్నీ బాధితురాలు నాగలక్ష్మికి పింఛన్ అందజేసి కుటుంబానికి భరోసా కల్పించారు. ప్రజా వేదిక వద్ద తనను కలిసిన బాధి తులకు నేనున్నానని అభయం ఇచ్చారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు కష్టపడి పనిచేసే వారిని తాను చూసుకుం టానని హామీ ఇచ్చారు. ప్రజా వేదిక వద్ద వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్స్‌ను పరిశీలించారు. వివిధ రకాల వస్తువులు, పంటలు ఉత్పత్తి చేసిన వారితో మాట్లా డి.. వారిని ప్రోత్సహించేలా అధికారులకు సూచనలు ఇచ్చా రు. పీ%-%4 కింద ఎంపిక చేసిన బంగారు కుటుంబాలను మార్గదర్శకులు ఆదుకుని వారిని ఉన్నత స్థానంలో నిలపా లని కోరారు. 'పంచసూత్రాల ఆ?ధారంగా రైతులు వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవాలి. దీనిపై ప్రతీ రైతుకు అవగాహన కల్పిస్తున్నాం. పెరటి కోళ్ల పెంపకం ద్వారా డ్వాక్రా మహిళలు ఇంటి వద్దే ఆదాయం సంపాదించేందుకు మార్గాలు వేస్తున్నాం. పామాయిల్ పంటను ప్రోత్సహిస్తాం. ఏలూరు జిల్లాలోను పరిశ్రమలు రావాలి. పారిశ్రామికవేత్తల కు సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు ఇస్తాం' అంటూ జిల్లా పురోభి వృద్ధికి చంద్రబాబు భరోసా ఇచ్చారు. సభా వేదిక వద్ద చిన్నారులతో ముచ్చటించారు. అలాగే సీఎం ఉంగుటూ రుకు వరాల జల్లు కురిపించారు. నల్లజర్ల రోడ్డు విస్తరణ, ఇంటర్ కాలేజీ భవనాలు, గురుకుల పాఠశాల భవనాల నిర్మాణంతోపాటు చింతలపూడి ఎత్తిపోతల పూర్తికి చర్యలు తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. నల్లమాడులో సీసీ రోడ్లు, మరుగుదొడ్లు ఇతర పనులను పూర్తి చేయడానికి కలెక్టర్ తగు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు.హార్టికల్చర్ అసిస్టెంట్‌కు చంద్రబాబు క్లాస్నల్లమాడులో ఇళ్లు, ఇతర వివరాలను ప్రకటించిన హార్టి కల్చర్ అసిస్టెంట్ ప్రేమ్‌కుమార్‌కు చంద్రబాబు క్లాస్ తీసుకున్నారు. పంటల సాగు వివరాలు, టాయిలెట్లు, ఇళ్ల తది తర వివరాలపై పొంతన లేని లెక్కలు చెప్పడంపై ఏం ప్రిపేర్ అయ్యి వచ్చావా అంటూ ప్రశ్నించారు. పామాయిల్ సాగు విస్తీర్ణంలో ఉత్పాదకత పెంచడానికి ఏం చర్యలు తీసుకున్నావని అడగ్గా నీళ్లు నమిలారు. ఒక ప్రణాళిక ప్రకారం పంటల సాగులో రైతులను ముందుకు నడపించాలి. మళ్లీ వస్తా.. అప్పటికే రైతులకు పంటలపై తగు సలహాలు, సూచనలు ఇచ్చి సంసిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వ్యవసాయ, అనుబంధ రంగాల వృద్ధి రేటులో జిల్లా ఐదో స్థానంలో ఉందని, మూడో స్థానానికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. సీఎం పర్యటనలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కొలుసు పార్థసారథి, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ,ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, బడేటి చంటి, మద్దిపాటి వెంకట్రాజు, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్‌కుమార్, చిర్రి బాలరాజు, ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, డీసీఎంఎస్ చైర్మన్ చాగంటి మురళీకృష్ణ, మాజీ ఎమ్మెల్యే మురళీ, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ కిశోర్, జేసీ ఎంజే అభిషేక్ గౌడ, జెడ్పీ సీఈవో శ్రీహరి, సీపీవో వాసుదేవరావు పాల్గొన్నారు.ఐదు గంటలపాటు వడివడిగా

సీఎం చంద్రబాబు ఐదు గంటలపాటు ఉంగుటూరు మండలంలో పర్యటించారు.
ఉండవల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన ఉదయం 11.40 గంటలకు నల్లమాడు చేరుకున్నారు. అక్కడ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. రోడ్డు మార్గాన గోపీనాథపట్నం వెళ్లి అక్కడ కిడ్నీ బాధితురాలు నాగలక్ష్మికి పింఛన్ పంపిణీ చేసి తిరిగి నల్లమాడులోని సభా ప్రాంగణానికి చేరుకున్నారు.
అక్కడ ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను 25 నిమిషాలపాటు ఆసక్తిగా తిలకించారు. వివరాలు అడి గి తెలుసుకున్నారు. మధ్యాహ్నం 12.50 గంటలకు ప్రజావేదిక పైకి వచ్చి గంటా పది నిమిషాలపాటు ప్రసంగించారు.
అనంతరం ఉంగుటూరు నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో సమావేశమై వారికి దిశా నిర్దేశం చేశారు.
సాయంత్రం 4.50 గంటలకు హెలికాప్టర్‌లో ఉండవల్లికి బయలుదేరారు.

సీఎం సభలో పనిచేయని మైక్‌లు

నిడమర్రు, డిసెంబరు 1(ఆంధ్రజ్యోతి):సీఎం సభలో మైకులు సరిగా పనిచేయకపోవడంతో కలెక్టర్ వెట్రి సెల్వి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లమాడు ప్రజావేదిక మధ్యాహ్నం 12 గంటలకు కలెక్టర్ ప్రారంభోపన్యాసంతో సభ ప్రారంభమైంది. మైక్ సరిగా పనిచేయక ఆమె మాటలు ఎవరికి సరిగా వినిపించలేదు. ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతున్న సమయంలో కార్ట్ లెస్ మైక్ పనిచేయకపోవడంతో ఆయన అసహనానికి గురయ్యారు. దీంతో వైరు మైక్‌తో మాట్లాడాల్సి వచ్చింది. ఆ తర్వాత మాట్లాడిన ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుకు ఇదే పరిస్థితి ఎదురవడంతో ఇబ్బందిపడ్డారు. వెంటనే కలెక్టర్ వెట్రిసెల్వి వేగంగా స్టేజి దిగి మైక్ సెట్టింగ్ పాయింట్ వద్దకు వచ్చి సంబంధిత అధికారిపై మండిపడ్డారు. ఇదేమిటని నిలదీశారు. తక్షణం మైక్ సరిచేయాలని ఆదేశించడంతో ఐదు నిమిషాల్లో సమస్య పరిష్కారమైంది. తర్వాత కార్ట్ లెస్ మైక్‌లు పనిచేయడంతో సీఎం సభకు ఎలాంటి ఆటంకం కలగలేదు.

చింతలపూడి పూర్తి చేయాలి

చంద్రబాబు విజన్‌తో రాష్ట్రా భివృద్ధికి పూనుకున్నారు. స్వర్ణాంధ్ర ఆయనతోనే సాధ్యం. చింతలపూడి ఎత్తిపోతల ప?థకా న్ని పూర్తి చేయడంతోపాటు, ఏలూరు%-%జంగారెడ్డిగూడెం రోడ్డు జాతీయ రహదారిగా ప్రకటించి, ఏలూరులో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి.
నియోజకవర్గంలో రూ.140 కోట్లతో వివిధ కార్యక్రమాలు చేపట్టాం. నల్లజర్ల%-%లక్ష్మీపురం రోడ్డును మంజూరుచేయాలి. గ్రీన్‌ఫీల్డ్ హైవేకు నియోజకవ ర్గాన్ని అనుసంధానం చేయాలి. నారాయణపురం ఇంటర్ కాలేజీ, పొలసానిపల్లి గురుకుల పాఠశాల భవనాలు నిర్మించాలి. డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. గణపవరం మండల బీసీ బాలికల హాస్టల్ నిర్మాణం మంజూరు చేయాలి.

ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు

పామాయిల్ రైతులను ఆదుకోవాలి

రూ.2 కోట్లు మంజూరు చేస్తే గొల్లగూడెంలో రోడ్లు బాగుపడ తాయి. పామాయిల్ తోటల్లో విద్యుత్ తీగలు చెట్లకు తగిలి రైతులు ప్రమాదాల బారిన పడుతున్నారు. విద్యుత్ లైన్లు మార్చుకోవడానికి చార్జీల కింద అధికారులు 25 శాతం కట్టమంటున్నారు. దాన్ని తగ్గిస్తే రైతులు లైన్లు వే సుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు

కూటమి కార్యకర్తలతో గొడవలొద్దు

'కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా నేనున్నా. పార్టీ ఉంటుంది. కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రజలకు చేరువగా ఉన్నప్పుడే వారు మనల్ని గుర్తిస్తారు. కార్యకర్తల సంక్షేమమే నా లక్ష్యం. అందరూ కష్టపడి 2029 ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పనిచే యాలి' అంటూ సీఎం చంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. నల్లమాడులో సోమవారం 900 మంది ఉంగుటూరు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. 'పార్టీ సుస్థిరత కోసం ఉంగు టూరు నియోజకవర్గంలో గన్ని వీరాంజనేయులు కృషి అమోఘంగా ఉంది. పార్టీ కేడర్‌లో కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. వాటిని త్వరలోనే సరిచేస్తాం. కూటమి పార్టీ కార్యకర్తలతో సఖ్యంగా ఉండాలి. మనం వాళ్లని కలుపుకుని వెళ్లాలి. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుంది. గొడవలు పడవద్దు. కలసిమెలసి పనిచేయాలి. ఒక్కసారి నెగ్గడం కాదు.. రాష్ట్ర అభివృద్ధికి మన ప్రభుత్వం మళ్లీ రావాలి. తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే కంచుకోట.. కార్యకర్తలు అలగవద్దు' అంటూ ఆయన సుతిమెత్తగా హెచ్చరించారు. మారిశెట్టి ప్రసాద్, ముత్యాల స్వామి, సత్తినీడి నాని, పొత్తూరి నరసింహరాజు, రుద్రరాజు కొండయ్య, గఫ్పార్‌ఖాన్, వేముల పల్లి సుధీర్, కడియాల రవిశంకర్, పాతూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కొత్త గ్రీన్ ఫీల్డ్ హైవే.. 4 భారీ వంతెనలు



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మౌలిక వసతుల ప్రాజెక్టుల నిర్మాణంలో వేగంగా అడుగులు పడుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పలు ప్రాజెక్టులు పట్టాలెక్కుతున్నాయి. ఈ క్రమంలోనే మూడేళ్లుగా ముందుకు సాగని కడప – రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లోనూ కదలిక వచ్చింది. ఈ జాతీయ రహదారిని శేషాచలం అటవీ ప్రాంతం మీదుగా నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలో పర్యావరణ అనుమతులలో జాప్యం కారణంగా పనులలో ఆలస్యం జరుగుతూ వచ్చింది. అయితే టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం.. కేంద్రం సహకారంతో పర్యావరణ అనుమతులు మంజూరయ్యాయి. దీంతో కడప రేణిగుంట జాతీయ రహదారి పనులు ప్రారంభమయ్యాయి.మరోవైపు కడప రేణిగుంట జాతీయ రహదారి పనులను ప్యాకేజీల వారీగా చేపడుతున్నారు. మొదటి ప్యాకేజీ పనుల కింద రాజంపేట నుంచి కడప వరకు రహదారి నిర్మిస్తున్నారు. ఇందుకోసం కొంత భూమిని కూడా సేకరించడం జరిగింది. కూచివారిపల్లి– కడప వైపున సేకరించిన భూమిలో పిచ్చిమొక్కలు, కంపచెట్లు పెరిగాయి. దీంతో గతం రెండు మూడు రోజుల నుంచి అధికారులు వాటిని తొలగిస్తున్నారు. మరోవైపు గ్రామాలు, పట్టణాలలో భవనాలు తొలగించడం, వారికి నష్టపరిహారం చెల్లించడం వంటి ఇబ్బందులు రాకూడదనే ఉద్దేశంతో కడప రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను పూర్తిగా అటవీ భూములకు సమీపంగానే ఉండేలా అధికారులు ప్లాన్ చేశారు. ఎక్కడైనా భూమి అవసరమైతే.. రైతుల నుంచి సేకరించి వారికి పరిహారం అందించారు.అయితే అటవీ భూములు కావడం.. వన్యప్రాణులకు ఇబ్బందులు కలిగే అవకాశం ఉండటంతో అటవీ శాఖ నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ప్రస్తుతం పర్యావరణ అనుమతులు కూడా లభించడంతో అధికారులు పనులు ప్రారంభించారు. మరోవైపు వన్యప్రాణుల సంచారం కోసం భారీ వంతెనలు ఏర్పాటు చేయనున్నారు. నాలుగు ప్రదేశాల్లో భారీ వంతెనలు ఏర్పాటు చేయటం ద్వారా వన్యప్రాణులు హైవే మీదకు వచ్చే అవకాశం లేకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మరోవైపు కడప రేణిగుంట జాతీయ రహదారిని 122 కిలోమీటర్ల మేరకు నిర్మిస్తున్నారు. ఇందుకోసం 3 వేల కోట్ల వరకూ ఖర్చుచేస్తున్నారు. కడప రేణిగుంట గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి అందుబాటులోకి వస్తే కడప నుంచి తిరుపతికి ప్రయాణ సమయం గంటన్నర వరకూ తగ్గుతుందని అంచనా.

# పేదలకు అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం కొమ్మాలపాటి



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ.. దేశంలోని ఏ రాష్ట్రంలో లేనివిధంగా పింఛన్లు అన్ని సంక్షేమ పథకాల అమలులో రికార్డులు సృష్టిస్తున్న ఏపీ భారీ బడ్జెట్ అయినప్పటికీ సీఎం చంద్రబాబు నాయుడు అనుభవంతో పటిష్టంగా అమలు దేశంలో ఈ స్థాయిలో ప్రజలకు పింఛన్లు పంపిణీ చేసే మరో రాష్ట్రం లేదనీ, ఏపీలో పింఛన్ల కోసం ఏటా రూ.33 వేల కోట్లు కూటమి ప్రభుత్వం ఖర్చుపెడుతుందన్నారు.వృద్ధులు, వితంతువులు రూ.4 వేలు, దివ్యాంగులు రూ.6 వేలు, మంచానికి పరిమితమైన వారు రూ.15 వేలు చొప్పున పింఛన్ అందుకుంటున్నారు. మహారాష్ట్ర లాంటి పెద్ద రాష్ట్రంలో పింఛన్ల కోసం కేవలం రూ. 8 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్నారాని, పేదలకు అండగా నిలవడమే లక్ష్యంగా సామాజిక పింఛన్లకు సీఎం చంద్రబాబు నాయుడు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారనీ అన్నారు.తెలంగాణలో రూ.2 వేలు, మహారాష్ట్రలో రూ.1,200 తమిళనాడులో రూ.1000, కర్నాటకలో రూ.600 మాత్రమే పింఛన్ గా అందుతోందనీ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి దీపం పథకంలో భాగంగా మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నారనీ, స్త్రీశక్తి పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారన్నారు.అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథకంలో రైతులకు ఏడాదికి రూ.20 వేలు అందుతోందనీ, గత ప్రభుత్వ హయాంలో రైతులకు కేవలం రూ.13500 మాత్రమే ఇచ్చారనీ గుర్తు చేసారు.వైసీపీ పాలనలో ఒక బిడ్డకు మాత్రమే అమ్మఒడి ఇవ్వగా, కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పేరుతో ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ఇస్తున్నాం అన్నారు. గిరిజనులు గతంలో ఒక బిడ్డను మాత్రమే స్కూలుకు పంపే పరిస్థితి ఉండేది. ప్రస్తుతం ఎక్కువ మంది పిల్లలను స్కూలుకు పంపుతుండటం సంతోషదాయకంమత్స్యకారులకు వేట విరామ భృతి గతంలో రూ.10 వేలు ఇస్తుండగా, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.20 వేలకు పెంచింది
అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందిభారీ బడ్జెట్ అయినప్పటికీ... ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతో ఈ పథకాలన్నింటిని అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా 1వ తేదీనే జీతాలు ఇవ్వడంతో పాటు పింఛన్ల కోసం రూ.2700 కోట్లు పంపిణీ చేయడం ఆషామాషీ కాదన్నారు.కేంద్రం ఇచ్చే నిధులకు మాత్రమే పరిమితం చేసి, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయికి ఇవ్వకపోగా జగనన్న కాలనీల పేరుతో హడావుడి చేశారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం వచ్చాక గిరిజనులకు రూ.2.55 లక్షలు, దళితులు, బీసీలకు రూ.2.30 లక్షలకు పెంచారు
కొత్తగా 5 లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నారు..నాణ్యతతో ఇళ్ల నిర్మాణం జరుగుతొందన్నారు.

# వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌కు ఊరట




**నమస్తే హైదరాబాద్ :** వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగం కోల్పోయిన ఏఆర్ కానిస్టేబుల్ ప్రకాశ్‌కు ఊరట లభించింది. ఆయన్ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ప్రస్తుత ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఈరోజు రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుంచి అధికారిక ఉత్తర్వులు జారీ అయ్యాయి.డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందుకున్న ప్రకాశ్అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్‌ను కలిసి విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి, పోలీసు ఉన్నతాధికారులకు తన కృతజ్ఞతలు తెలిపారు.గత జగన్ ప్రభుత్వ హయాంలో పోలీసు సిబ్బందికి చెల్లించాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రకాశ్ ధర్నా చేశారు. దీనిని క్రమశిక్షణారాహిత్యంగా పరిగణించిన అప్పటి ఉన్నతాధికారులు ఆయన్ను ఉద్యోగం నుంచి తొలగించారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో, చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రకాశ్‌ను తిరిగి ఉద్యోగంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ నిర్ణయంతో ప్రకాశ్‌కు న్యాయం జరిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# జోరు వానలో పెన్షన్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

**నమస్తే హైదరాబాద్ :** సూళ్లూరుపేట పట్టణం లోని సూళ్లూరు వాటర్ ట్యాంక్ సెంటర్ లో సోమవారం దిత్వా తుఫాను నేపథ్యంలో భారీ వర్షం కురుస్తున్నప్పటికీ ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ టిడిపి నేతలతో కలిసి ఎన్టీఆర్ భరోసా సామాజిక పెంక్షన్లను పంపిణి చేశారు,ఇంటింటికి వెళ్లి ఎమ్మెల్యే స్వయంగా పెంక్షన్లు అందించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ ఎస్ సీ ఎస్ చైర్మన్ ఏజి కిషోర్ ,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పచ్చవ మాధవ నాయుడు,వెంకట స్వామి,మేడా సాయి,హనుమంత రావు,కట్టబోయిన వెంకటేష్ యాదవ్,ఆలీ,కొండల్ రావు, మునిరాజా,మునిసిపల్ కమీషనర్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అసైన్డ్ భూముల కేసులో మరో కీలక పరిణామం


**నమస్తే హైదరాబాద్ :** అమరావతి, డిసెంబరు1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి అసైన్డ్ చంద్రబాబు, మంత్రి నారాయణ.. ఏపీ హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లపై ఇవాళ(సోమవారం) న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఈ కేసులో ఫిర్యాదు చేసిన మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తరపున పొన్నవోలు సుధాకర్ రెడ్డి హాజరు కావడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు సీనియర్ కౌన్సిల్ సిద్ధార్థ్ లూథ్రా. గతంలో పొన్నవోలు సీఐడీ తరపున అడిషనల్ అడ్వకేట్ జనరల్‌గా హాజరైన విషయాన్ని గుర్తు చేశారు లూథ్రా. ఇప్పుడు ఫిర్యాదుదారుడు తరపున హాజరుకావడం బార్ కౌన్సిల్ నిబంధనలకు విరుద్ధమని వాదించారు లూథ్రా. అయితే, ఆళ్ల రామకృష్ణా రెడ్డి తరపున తాను హాజరుకావడాన్ని సమర్ధించుకున్నారు

# సినిమా



## రెబల్ స్టార్ ప్రభాస్‌కు లిప్ లాక్ ఇచ్చిన హీరోయిన్స్ వీరే..

రెబల్ స్టార్ ప్రభాస్ గురించి, ఆయన క్రేజ్ గురించి, ఫాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్?గా గుర్తింపు సంపాదించుకున్నారు. ఈ మూవీతో సౌత్ లోనే కాకుండా.. నార్త్ లో విపరీతమైన ఫాలోయింగ్ ఏర్పడింది. ప్రభాస్ మూవీస్ కోసం దేశవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ప్రస్తుతం బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అభిమానులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు డార్లింగ్. ఇప్పటికే అన్ని పనులు కంప్లీట్ చేసుకున్న రాజాసాబ్ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా హారర్ నేపథ్యంలో తెరకెక్కుతుంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ప్రభాస్ కు సంబంధించిన ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది. ఈశ్వర్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాడు రెబల్ స్టార్ ప్రభాస్.. ఆ తర్వాత వర్షం సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ తర్వాత బుజ్జిగాడు, ఛత్రపతి, డార్లింగ్, మిస్టర్ ఫర్ఫెక్ట్, మిర్చి చిత్రాలతో హిట్స్ అందుకున్న యంగ్ రెబల్ స్టార్ జక్కన్న తెరకెక్కించిన బాహుబలి, బాహుబలి 2 సినిమాతో పాన్ ఇండియా స్టార్ డమ్ అందుకున్నారు. అయితే ప్రభాస్ బయట చాలా తక్కువగా మాట్లాడుతుంటాడు. అలాగే తన సినిమాల్లో హీరోయిన్లతో ఎక్కువగా రొమాన్స్, లిప్ లాక్ సీన్స్ చేయడానికి ఎక్కువగా ఇష్టపడడు. కానీ ప్రభాస్ సినిమాలో లిప్ లాక్ సీన్స్ కూడా ఉన్నాయి. ప్రభాస్ లిప్ లాక్ ఇచ్చిన ఆ హీరోయిన్స్ ఎవరో తెలుసా.? ఆ అందాల భామలు ఎవరో కాదు అనుష్క, శ్రద్ధా కపూర్, పూజా హెగ్డే. ప్రభాస్, అనుష్క కాంబోలో బిల్లా, మిర్చి, బాహుబలి మూవీస్ వచ్చాయి. బిల్లా సినిమాలో ఓ సీన్ లో లిప్ లాక్ ఉంటుంది. ఆ తర్వాత బాహుబలి 2లో పడవలో ప్రయాణంలో వచ్చే హంసనావా పాటలో లిప్ లాక్ సీన్ ఉంది. ఆతర్వాత ప్రభాస్ నటించిన సాహో సినిమాలో ప్రభాస్ ,శ్రద్ధా కపూర్ లిప్ కిస్ సీన్ ఉంటుంది. అలాగే రాధేశ్యామ్ సినిమాలోనూ పూజా హెగ్డేతో లిప్ లాక్ సీన్ ఉంది. ఇలా ముగ్గురు హీరోయిన్స్ తో బీప్రభాస్ లిప్ లాక్ సీన్స్ చేశారు. ప్రస్తుతం ప్రభాస్ రాజా సాబ్ సినిమాతోపాటు.. సందీప్ రెడ్డి వంగ డైరెక్షన్ లో స్పిరిట్ అనే సినిమా చేస్తున్నాడు. అలాగే సలార్ 2, హనురాఘవాపుడి సినిమా, కల్కి 2 లైనప్ చేశారు.





## చలికాలంలో రోజు రెండు ఇవి తిన్నారంటే.

ప్రస్తుతం ఉన్న బీజీ లైఫ్ కారణంగా ప్రజలు సరైన ఆహారం, నిద్రకు దూరమవుతున్నారు. దీంతో వయసుతో సంబంధం లేకుండా ప్రజలు అనేక తీవ్రమైన వ్యాధుల బారినపడుతున్నారు. చిన్న వయసులోనే బీపీ, షుగర్, అధిక బరువు వంటి సమస్యలు ఎక్కువగా వేధిస్తున్నాయి. అంతేకాదు%ౌ%ఇప్పుడు అంతా గుండె సమస్యలతో బాధపడే వారి సంఖ్య పెరుగుతూ వస్తుంది. అందరిలోనూ గుండె సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి. చలికాలం అయితే ఈ సమస్యల బారిన పడే వారి సంఖ్య పెరుగుతుంది. గుండె ఆరోగ్యంగా ఉంచుకోవడానికి చాలామంది ఎన్నో రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితాలు పొందలేకపోతున్నారు. నిజానికి గుండె ఆరోగ్యాన్ని పెంచేందుకు కొన్ని రకాల ఆహారాలు క్రియాశీలక పాత్ర పోషిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ చూద్దాం..గుండెను శక్తివంతంగా తయారు చేసేందుకు వెల్లుల్లి రెబ్బలు ఎంతగానో సహాయపడతాయి. రోజుకు రెండు ఉదయాన్నే వెల్లుల్లి రెబ్బలను తినడం వల్ల ఎన్నో రకాల అద్భుతమైన ఫలితాలు పొందుతారు. ముఖ్యంగా వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ (%ూశ్రీశ్రీఱఏఱఅ%) అనే సమ్మేళనం చెడు కొవ్వును కరిగించేందుకు ఎంతగానో సహాయపడుతుంది.

వెల్లుల్లి రెబ్బలు శరీరంలో మంచి కొవ్వును పెంచేందుకు క్రియాశీలక పాత్ర పోషిస్తాయి. చెడు కొవ్వు తొలగిపోయి మంచి కొవ్వు పెరగడం కారణంగా గుండె శక్తివంతంగా తయారవుతుంది. అలాగే వెల్లుల్లి రెబ్బలు రక్తపోటును నియంత్రించే అద్భుతమైన గుణాలుంటాయి. దీనివల్ల పూర్తిగా రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.



## చలికాలంలో రోజూ 5 ఎండుద్రాక్షలు తింటే

శీతాకాలంలో, చల్లటి ఉష్ణోగ్రతలు, తగ్గిన సూర్యరశ్మి రోజువారీ కార్యకలాపాలలో మార్పుల కారణంగా సమతుల్య పోషణను నిర్వహించడం చాలా అవసరం. నానబెట్టిన ఎండుద్రాక్ష లేదా కిస్‌మిస్‌ను ప్రతిరోజూ తీసుకోవాలని సాంప్రదాయ పద్ధతులు ప్రోత్సహిస్తాయి, దీనికి ఆధునిక పోషకాహార శాస్త్రం మద్దతు ఇస్తుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలో ఫైబర్, అవసరమైన ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు మరియు సహజ చక్కెరలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలు, జీర్ణక్రియ మరియు రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి మద్దతు ఇచ్చే పోషకాలను అందిస్తాయి.

నానబెట్టిన ఎండుద్రాక్ష తినడం వలన కలిగే ప్రయోజనాలు

నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల చల్లటి నెలల్లో అనేక ప్రయోజనాలు లభిస్తాయని 'న్యూట్రియంట్స్'లో ప్రచురించబడిన శాస్త్రీయ పరిశోధనలు సూచిస్తున్నాయి.

1. జీర్ణక్రియ జీవక్రియ సమతుల్యత

ఎండుద్రాక్షలో అధిక మొత్తంలో డైటరీ ఫైబర్ ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన ప్రేగు పనితీరును ప్రోత్సహిస్తుంది. తయారీ సమయంలో నీటిని గ్రహించే నానబెట్టిన ఎండుద్రాక్ష, మృదువుగా మరియు జీర్ణం చేసుకోవడానికి సులభంగా మారుతుంది. దీంతో పోషకాలు మరింత సమర్థవంతంగా గ్రహించబడతాయి. ఎండుద్రాక్షలోని కరిగే ఫైబర్ సహజ చక్కెరలు శక్తిని స్థిరంగా విడుదల చేస్తాయి. శీతాకాలంలో మనం ఎక్కువ భోజనం చేసినప్పుడు, ఈ లక్షణం జీర్ణవ్యవస్థకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

2. ఎముకలు రక్త ప్రసరణకు ఖనిజ మద్దతు

శీతాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కీలకమైన ఖనిజాలు ఎండుద్రాక్షలో పుష్కలంగా ఉన్నాయి.

ఐరన్ (ఇనుము): ఇది హిమోగ్లోబిన్ ఉత్పత్తికి రక్తంలో ఆక్సిజన్ రవాణాకు అవసరం, ఇది శక్తిని నిలబెట్టడానికి అలసటను తగ్గించడానికి సహాయపడుతుంది.

కాల్షియం బోరాన్: ఇవి ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైనవి. బోరాన్ కాల్షియం శోషణ మరియు వినియోగానికి తోడ్పడుతుంది.

నానబెట్టిన ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం ఈ ఖనిజాలకు సహజ వనరుగా పనిచేస్తుంది, ఎముకల సాంద్రతకు, కీళ్ల పనితీరుకు మొత్తం రక్త ప్రసరణ ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.

3. రోగనిరోధక శక్తి ఆక్సీకరణ ఒత్తిడికి యాంటీఆక్సిడెంట్లు

ఎండుద్రాక్షలో ఫినోలిక్ పాలీఫెనోలిక్ సమ్మేళనాలు ఉంటాయి, ఇవి యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి, శరీరానికి ఫ్రీ రాడికల్స్‌ను తటస్థీకరించడానికి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయి. చల్లటి వాతావరణం, తక్కువ సూర్యరశ్మి వలన రోగనిరోధక వ్యవస్థ సవాలు చేయబడుతుంది. ఎండుద్రాక్షలోని యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తికి మద్దతు ఇస్తాయి, మంటను తగ్గిస్తాయి చల్లటి నెలల్లో మొత్తం శరీర స్థితిస్థాపకతకు దోహదం చేస్తాయి.

4. గుండె ఆరోగ్యం గ్లైసెమిక్ నియంత్రణ ఎండుద్రాక్షను క్రమం తప్పకుండా తీసుకోవడం గుండె ఆరోగ్యం జీవక్రియ ఆరోగ్యానికి మెరుగుదలలకు దోహదం చేస్తుందని క్లినికల్ ట్రయల్స్ సూచిస్తున్నాయి. ఎండుద్రాక్ష తీసుకోవడం సిస్టోలిక్ రక్తపోటును తగ్గిస్తుందని మరియు తక్కువ-సాంద్రత కలిగిన లిపోప్రొటీన్ కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. శీతాకాలంలో ఈ గుండె జీవక్రియ ప్రయోజనాలు చాలా ముఖ్యమైనవి.

నానబెట్టిన ఎండుద్రాక్షను ఎలా తీసుకోవాలి? గరిష్ట ప్రయోజనం కోసం, ఎండుద్రాక్షను రాత్రిపూట నీటిలో నానబెట్టాలి. ఇలా చేయడం వలన అవి మృదువుగా మారి జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

## కోచ్ గంభీర్ వర్సెస్ విరాట్-రోహిత్..

ఒకవైపు టీమిండియా సౌతాఫ్రికాపై తొలి వన్డే మ్యాచ్‌లో 17 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయం సాధించింది. కానీ మరోవైపు భారత జట్టులో వాతావరణం అస్సలు బాలేదనే వార్తలు కలకలం సృష్టిస్తున్నాయి. మాజీ కెప్టెన్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కొత్త హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ మధ్య కమ్యూనికేషన్ గ్యాప్, విభేదాలు ఉన్నాయని పలు నివేదికలు, సీనియర్ క్రీడా జర్నలిస్టులు పేర్కొంటున్నారు. ప్రాక్టీస్‌కు సంబంధించి ఈ ముగ్గురు దిగ్గజాల మధ్య వాగ్వాదం మొదలైందని, ఇది జట్టు వాతావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని వార్తలు వస్తున్నాయి.

టీమిండియా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌తో అసంతృప్తిగా ఉన్నారని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఈ వివాదానికి కారణం ఏమిటంటే.. రాంచీ వన్డేకు ముందు కోహ్లీ, రోహిత్ జట్టుతో కాకుండా విడిగా ప్రాక్టీస్ చేయాలని కోరారట. ఈ విషయం గౌతమ్ గంభీర్‌కు తెలియగానే, "వాళ్లు నా దగ్గరకు వచ్చి మాట్లాడమనండి" అని అన్నట్లు సీనియర్ క్రీడా విలేఖరులు పేర్కొన్నారు. ఒకవేళ ఈ సమాచారం నిజమైతే.. ఇది టీమ్ వాతావరణానికి ఏ మాత్రం మంచిది కాదు. రాంచీ వన్డేలో కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడిన తర్వాత, గంభీర్ వీడియోలు కూడా వైరల్ అయ్యాయి. ఈ ముగ్గురి మధ్య ఏదో సరిగా లేదని అభిమానులు సోషల్ మీడియాలో ఊహించుకోవడం మొదలుపెట్టారు.

టీమిండియా రాంచీ వన్డే గెలిచిన తర్వాత హోటల్‌లో చోటు చేసుకున్న సంఘటనలు



ఈ విభేదాలకు మరింత బలాన్ని చేకూర్చాయి. జట్టులోని ఆటగాళ్లు అందరూ కలిసి విజయాన్ని కేక్ కట్ చేసి సెలబ్రేట్ చేసుకుంటుండగా, విరాట్ కోహ్లీ మాత్రం ఆ వేడుకలో పాల్గొనకుండా నేరుగా తన రూమ్‌కు వెళ్లిపోయాడట. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ, గౌతమ్ గంభీర్ చాలా సేపు సీరియస్ మూడ్‌లో మాట్లాడుకోవడం కనిపించింది. వీరిద్దరి మధ్య అంతా సవ్యంగా లేదనేలా వారి హావభావాలు ఉన్నాయని అక్కడి వర్గాలు చెబుతున్నాయి. ఈ సంఘటనలు జట్టులో అంతర్గతంగా ఏదో సమస్య నడుస్తోందని స్పష్టం చేస్తున్నాయి.

ప్రస్తుతం భారత జట్టు రాంచీ నుంచి రాయ్‌పూర్‌కు చేరుకుంది. ఇక్కడ డిసెంబర్ 3న సౌతాఫ్రికాతో రెండవ వన్డే మ్యాచ్ జరగనుంది. భారత జట్టు వన్డే సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది, తొలి మ్యాచ్‌లో రోహిత్ (57), విరాట్ (135), కేఎల్ రాహుల్ (60) అద్భుత ప్రదర్శన చేశారు. ఆటగాళ్లు మైదానంలో బాగా ఆడుతున్నప్పటికీ, ఈ విభేదాల వార్తల్లో నిజమెంత ఉందో తెలియకపోయినా, ఇలాంటి ఉద్రిక్త వాతావరణం జట్టులోని ఇతర ఆటగాళ్ల ప్రదర్శనపై, మొత్తం టీమ్ పై తీవ్ర ప్రభావం చూపవచ్చు. ఈ సమస్యను టీమ్ మేనేజ్‌మెంట్ ఎంత త్వరగా పరిష్కరిస్తే అంత మంచిది.




## ధోనీ సొంతగడ్డపై విరాట్ విశ్వరూపం సచిన్ రికార్డు బద్దలు

భారత క్రికెట్ దిగ్గజం విరాట్ కోహ్లీ మైదానంలోకి అడుగుపెడితే రికార్డులు బద్దలు కావడం సర్వసాధారణంగా మారింది. ఆదివారం సౌతాఫ్రికాతో రాంచీలో జరిగిన మొదటి వన్డేలో కూడా అదే జరిగింది. కోహ్లీ కేవలం 102 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసి, తన వన్డే కెరీర్‌లో 52వ సెంచరీని నమోదు చేశాడు. టీమిండియా స్టార్ క్రికెటర్, కింగ్ కోహ్లీ సూపర్ సెంచరీ సాధించడంతో దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి వన్డేలో భారత్ భారీ స్కోరు సాధించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రాంచీలో జరుగుతున్న తొలి వన్డేలో దక్షిణాఫ్రికా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా భారీ స్కోరు సాధించింది. విరాట్ కోహ్లీ 120 బంతుల్లో 135తో పాటు రోహిత్ శర్మ, కెప్టెన్ కేఎల్ రాహుల్ అర్ధశతకాలు చేశారు. దీంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 349 పరుగులు చేసింది. విరాట్, రోహిత్ శర్మ, రాహుల్ రాణించటంతో.. దక్షిణాఫ్రికాకు 350 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినట్లయింది. ఇక.. సుదీర్ఘ ఫార్మాట్‌లో 51 శతకాలతో సచిన్ పేరిట ఉన్న రికార్డును కూడా ఈ మ్యాచ్‌తో కోహ్లీ బ్రేక్ చేశాడు. వన్డేల్లో 52వ సారి మూడంకెల స్కోర్ అందుకొని అంతర్జాతీయ క్రికెట్ ఒక ఫార్మాట్లో అత్యధిక సెంచరీతో చరిత్ర సృష్టించాడు. కోహ్లీ సౌతాఫ్రికా పై ఇప్పటివరకు 6 సెంచరీలు నమోదు చేశాడు. సచిన్ టెండూల్కర్ సౌతాఫ్రికా పై 57 వన్డే మ్యాచ్‌లలో ఐదు సెంచరీలు కొట్టగా, కోహ్లీ కేవలం 32 మ్యాచ్‌లలోనే ఆరు సెంచరీలు కొట్టి, సచిన్ రికార్డును అధిగమించాడు. కోహ్లీ ఈ మ్యాచ్‌లో మరో అరుదైన మైలురాయిని కూడా చేరుకున్నాడు. కోహ్లీ సొంత మైదానంలో వన్డేల్లో అత్యధిక 50-ప్లస్ స్కోర్లు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అంతేకాకుండా, అంతర్జాతీయ క్రికెట్‌లో అన్ని ఫార్మాట్లు కలిపి స్వదేశంలో 100 సార్లు 50 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేసిన తొలి భారతీయ ఆటగాడిగా కూడా కోహ్లీ ఘనత సాధించాడు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..